
శుక్రవారం 3, జనవరి 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## విభిన్న ప్రతిభావంతుల స్థలం కబ్జా

- పల్నాడులో వైసీపీ నేతల నిర్వాకం
- అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారు
- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన కంభంపాటి, ఆరిమిల్లి

7

వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే

# తల్లికి వందనం!



- మెగా డీఎస్సీ పోస్టుల భర్తీ కూడా..
- పీఎం కిసాన్ నిధుల విడుదల సమయంలోనే అన్నదాతా సుఖీభవ నిధులు జమ
- ఏప్రిల్ నుంచి మత్స్యకారులకు రూ.20 వేల వేట నిషేధ భృతి
- రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- అమరావతిలో రూ.2,733 కోట్లతో మరో రెండు పనులకు కూడా
- ప్రత్తిపాడులో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి
- మున్సిపల్ చట్టసవరణకు ఆమోదం
- ప్రధాని పర్యటన విజయవంతానికి కమిటీ
- రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు

2



## మెట్రోను వేగంగా పట్టాలెక్కిద్దాం

- కేంద్రం నుండి నిధులు తెచ్చుకుందాం
- 2017 మెట్రో పాలసీ అధారంగా ఫండింగ్‌పై కేంద్రంతో చర్చిద్దాం
- రాష్ట్ర విభజన చట్టంలోనూ మెట్రో ప్రాజెక్ట్ ఉంది
- విశాఖ, విజయవాడల్లో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణం
- నాలుగేళ్లలో అందుబాటులోకి తేవటం లక్ష్యం
- రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష


3

## నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం



- గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం
- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలి
- ప్రొబేషనరీ ఐపీఎస్‌లు, డీఎస్పీలతో సీఎం చంద్రబాబు

3



దేశప్రతిష్ట పెంచిన క్రీడాకారులకు..

## ఖేల్‌రత్న పురస్కారాలు హర్షణీయం

- ఎంపికైన నలుగురికి సీఎం చంద్రబాబు అభినందనలు
- అర్జున అవార్డు గ్రహీతలకూ అభినందనలు

5



## వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు రద్దు

- చంద్రబాబు నిర్ణయంతో రైతుల్లో ఆనందం
- గత ప్రభుత్వంలో కమీషన్ల కోసమే ఆమోదం
- షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు కట్టబెట్టిన జగన్‌రెడ్డి
- విద్యుత్ ఆదా అంటూ ఊదరకొట్టి అబద్ధాలు
- ప్రయాస్ ఎనర్జీ నివేదికతో వాస్తవాలు బట్టబయలు
- దోపిడీ ప్లాన్‌కు చెక్ పెట్టిన కూటమి ప్రభుత్వం

6

## కోటిమంది కార్యకర్తలకు బీమా

- టీడీపీ సభ్యత్వంతో రూ.5లక్షల ప్రమాద బీమా
- ఇన్సూరెన్స్ కంపెనీలతో అవగాహన ఒప్పందం
- పార్టీ తరపున జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సంతకం
- జనవరి 1నుంచే బీమా వర్తించేలా ఒప్పందం
- ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు బీమా రక్షణ

4



## విద్యారంగ విధ్వంసకుడు జగన్!

8

- అస్తవ్యస్త విధానాలతో విద్యావ్యవస్థ విధ్వంసం
- బుర్ర తక్కువ జీవోతో విద్యార్థులతో ఆటలు
- పాఠశాలల విలీనం, ఇంగ్లీషు మాధ్యమంతో 5.60 లక్షల మంది చదువుకు దూరం
- నాడు- నేడు, పలు కార్యక్రమాల పేరుతో దోపిడీ
- పలు పథకాలకు రూ.6,000 కోట్ల బకాయిలు
- విద్యా ప్రమాణాల్లో 19వ స్థానానికి పతనం
- కేంద్రం గణాంకాల్లో వాస్తవాలే చెంపపెట్టు

## కార్యకర్తల సంక్షేమం.. టీడీపీ ధ్యేయం

4

- సభ్యత్వం తీసుకున్న కోటి మందికి రూ.5లక్షల ప్రమాద బీమా
- ప్రమాద బీమా పొందేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా..

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

- 7.5 లక్షల మందికి ఉపాధి లక్ష్యం
- ఏపీ విద్యుత్ సంస్థలు దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

4

కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు..

## ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

- మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- వారంలో మూడు రోజులు ప్రతి మండలంలో సేవలు

5

చైతన్యరథం

## వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే

# తల్లికి వందనం!



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ఇచ్చిన మరికొన్ని హామీల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేసేందుకు ఆమోదం తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు రాష్ట్రంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది.

ఎజెండా అంశాలపై సుదీర్ఘ చర్చల అనంతరం పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఆమోదముద్ర వేసింది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భవనాలు, లేఔట్‌ల అనుమతుల జారీ అధికారం మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు, నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదించింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు భూమి కేటాయింపునకు ఆమోదం తెలిపింది.

క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.

- మెగా డీఎస్సీ పోస్టుల భర్తీ కూడా..
- పీఎం కిసాన్ నిధుల విడుదల సమయంలోనే అన్నదాతా సుఖీభవ నిధులు జమ
- ఏప్రిల్ నుంచి మత్స్యకారులకు రూ.20 వేల వేట నిషేధ భృతి
- రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- అమరావతిలో రూ.2,733 కోట్లతో మరో రెండు పనులకు కూడా
- ప్రత్తిపాడులో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి
- మున్సిపల్ చట్టసవరణకు ఆమోదం
- ప్రధాని పర్యటన విజయవంతానికి కమిటీ
- రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు



### బీమా వైద్య సేవల శాఖ

తిరుపతిలోని ఈఎస్ఐ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు రూ.7,44,08,373- అంచనా వ్యయంతో అప్-గ్రేడేషన్ చేయడానికి, అదనంగా అవసరమైన (191) మంది వైద్య, పారా మెడికల్ సిబ్బంది మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ మొత్తం వ్యయాన్ని 7:1 నిష్పత్తిలో ఇఎస్ఐ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నాయి.

### పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ

రాజధాని అమరావతిలో రూ.2,723.02 కోట్ల విలువైన రెండు ఇంజినీరింగ్ పనులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ అమరావతి అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతి రాజధానిని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో పలు చర్యలు తీసుకుంటోంది. వరల్డ్ బ్యాంక్, హడ్కో, జర్మన్ ఫైనాన్షియల్ అసిస్టెన్సుతో అమరావతి అభివృద్ధికి నిర్ణయం తీసుకుంది. ఆయా సంస్థల సూచనల మేరకు కొత్తగా టెండర్లను పిలిచేందుకు చర్యలు తీసుకుంది.

ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ (ఏపీ ఎంఆర్‌యూడీఏ) చట్టం- 2016కి సవరణలు చేసేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ చట్ట సవరణతో రాజధాని మాస్టర్ ప్లాన్, మాస్టర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రణాళికలు, రాజధానిలో జోనల్ ఏరియా డెవలప్‌మెంట్ లో అవసరమైన మార్పులు చేపట్టేందుకు అవకాశం ఏర్పడుతుంది. భవనాలు, లేఔట్‌ల అనుమతుల జారీ అధికారం మున్సిపాలిటీలకు ఉంటుంది.

### ప్రణాళికా శాఖ

కొత్తగా ఏర్పడిన పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పీఏడీఏ) లో పరిపాలన సజావుగా సాగేందుకు, అభివృద్ధి పనులు మరింత మెరుగ్గా అమలు చేసేందుకు అవసరమైన (19) పోస్టుల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### ఇంధన శాఖ

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ కూడా ముందుకు రాలేని పరిస్థితి ఏర్పడింది. బ్యాంకులు కూడా రుణాలు ఇచ్చేందుకు వెనుకంజ వేశాయి. అయితే ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టేందుకు పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా కాకినాడలో 1.0 ఎంఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత గ్రీన్ అమ్మోనియా తయారీ సామర్థ్యంతో ఏఎమ్ గ్రీన్ అమ్మోనియా (ఇండియా) ప్రైవేట్ లిమిలెడ్ (ఏఎంజీఏ) ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. గ్రీన్ ఎనర్జీ పాలసీకి అనుగుణంగా ఈ ప్రాజక్టుకు ఆమోదం తెలిపింది. స్టాంప్ డ్యూటీ మినహాయింపుకు కూడా క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.

దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా సోలార్, విండ్ బ్యాటరీ స్టోరేజ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ.. నంద్యాల, వైఎస్సార్ జిల్లాల్లో 119 మెగావాట్ల పవన, మరియు 130 మెగావాట్ల సోలార్ హైబ్రిడ్ పవర్, బ్యాటరీ ఇంధన స్టోరేజ్ వ్యవస్థ ఏర్పాటుకు ఆమోదం.

కాకినాడలో జాన్ కాకెరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు 2 గిగావాట్ల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజెన్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హొసూరు, పెద్ద హులిటి గ్రామాల్లో టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థ ద్వారా 400 మెగావాట్ల సోలార్ ఇంధన ప్రాజెక్ట్‌కు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీనికి కాలసిన భూముని టాటా పవర్స్ సమకూర్చుకుంటుంది, ప్రభుత్వ పరంగా ఈ సంస్థకు ఎటువంటి భూమి ఇవ్వడం లేదు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.2 వేల కోట్ల పెట్టు బడులు రాష్ట్రానికి రానున్నాయి. అదే విధంగా 1,380 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి.

దేశంలోని పలు రాష్ట్రాలు కంప్రెస్‌డ్ బయోగ్యాస్ ప్లాంట్లను తమ తమ రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని రిలయన్స్ ఇండస్ట్రీస్ పై వత్తిడి తెచ్చినప్పటికీ, ఆ సంస్థ మాత్రం మన రాష్ట్రంలోనే దాదాపు 500 యూనిట్లను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ద్వారా లీజు ప్రాతిపదికన వివిధ జిల్లాల్లో మొత్తం 11,000 ఎంటీ సామర్థ్యంతో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తద్వారా రూ.65 వేల కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి రావడంతో పాటు 2.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న భూములను ఎకరానికి రూ.15000 చొప్పున లీజు ప్రాతిపదికన తమ కేటాయించాలని రిలయన్స్ కంపెనీ కోరింది. ప్రభుత్వం కేటాయించే భూములు సరిపోని పక్షంలో రైతుల నుండే ఆ సంస్థ నేరుగా సమకూర్చుకుని, ఎకరానికి రూ.30 వేలు లీజు చెల్లించేందుకు సిద్దంగా ఉంది. 800 యూనిట్లకు ప్రతిపాదించినప్పటికీ తొలి దశలో 500 యూనిట్లు ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చింది.

### రెవిన్యూ శాఖ

చిత్తూరు జిల్లా యాదమర్రి మండలం జంగాలపల్లె గ్రామంలో 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కొన్ని షరతులకు లోబడి ఐఆర్ బెటాలియన్ స్థాపనకు హోం శాఖకు ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం నడింపాలెం గ్రామంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం కోసం 6.35 ఎకరాల భూమిని ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

వైఎస్ఆర్ జిల్లా కడప మండలం అక్కయ్యపల్లి గ్రామంలోని సర్వే నెం.37/4లో 2.00 ఎకరాల భూమిని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం లీజు ప్రాతిపదికన కేటాయించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. గతంలో టీడీపీ కార్యాలయానికి మంజూరు చేసిన ఈ భూమిని గత ప్రభుత్వం రద్దు చేసింది. ఆ భూమిని తిరిగి టీడీపీ కార్యాలయ నిర్మాణానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

### పరిశ్రమలు, వాణిజ్యం

రాష్ట్రంలో ప్రాజెక్టుల గ్రౌండింగ్‌ను వేగవంతం చేసేందుకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్, బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల కోసం ఎస్ఐపీబీ చేసిన సిఫార్సులకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. శ్రీసత్యసాయి జిల్లాలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ రూ.1046 వేల కోట్ల పెట్టుబడితో బస్సుల బాడీ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,381 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. 70.7 ఎకరాలను మూడు దశల్లో ఎకరానికి రూ.38.37 లక్షల ధరకు ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ.. అనకాపల్లి జిల్లాలో 106.27 ఎకరాల్లో రూ.1,174 కోట్ల పెట్టుబడితో 15 వేల మందికి ఉపాధి అవకాశాలు కలిగే విధంగా ఎండీఎఫ్ లేదా పర్టికల్ బోర్డు ప్లాంట్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తుంది.

విశాఖలో 10 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేలా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రూ.80 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సంస్థకు విశాఖలో ఏపిఐఐసికి చెందిన మిలీనియం టవర్స్ ఏ, బి బ్లాకుల్లో 2.08 లక్షల చదరపు అడుగుల ఏరియాను కేటాయించేందుకు మంత్రి మండలి అంగీకరించింది.

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సంస్థ.. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం పోర్టు సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దాదాపు 6 వేల ఎకరాలను ఈ ప్రాజెక్టుకు కేటాయించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 20 ఏళ్ల కాల వ్యవధిలో రూ.96 వేల కోట్ల మేర బీపీసీఎల్ పెట్టుబడులు పెడుతుంది. చమురు శుద్ధి, పెట్రోకెమికల్స్ రంగంలో అంతర్జాతీయ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్ది సంబంధిత రంగాల్లో

- (మిగతా వివరాలు 3లో)

# మెట్రోను వేగంగా పట్టాలెక్కిద్దాం

- కేంద్రం నుండి నిధులు తెచ్చుకుందాం
- 2017 మెట్రో పాలసీ అధారంగా ఫండింగ్‌పై కేంద్రంతో చర్చిద్దాం
- రాష్ట్ర విభజన చట్టంలోనూ మెట్రో ప్రాజెక్ట్ ఉంది
- విశాఖ, విజయవాడల్లో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణం
- నాలుగేళ్లలో అందుబాటులోకి తేవటం లక్ష్యం
- రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్యరథం): విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డీపీఆర్‌లు ఆమోదించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్ట స్థితిగతులను వివరించారు.

2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్‌పై ముఖ్యమంత్రి చర్చించారు. 2017 వరకు 100 శాతం నిధులు కేంద్రం భరించే విధానం లేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్‌కతా నగరంలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు. రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్‌కతా ప్రాజెక్టును చేపట్టాయి. ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సీఎం తెలిపారు. ఆ చట్ట ప్రకారమయినా...లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్రం సాయం చేయాలన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

### రెండు చోట్లా డబుల్ డెక్కర్

విశాఖ, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైఓవర్ ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్‌లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్ల పాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్‌ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్‌లో మెట్రో రైల్ మార్గం నిర్మించనున్నారు. అలాగే విజయ వాడలో రామవరప్పాడు రింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. కేంద్రంతో త్వరతగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడా లని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. 4ఏళ్ల లో రెండు నగరాల్లోనూ మెట్రో సేవలు అందుబాటు లోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష లో మంత్రులు పొంగూరు నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే

# తల్లికి వందనం!

(2వ పేజీ తరువాయి)

గ్లోబల్ వేల్యూ చైన్ తో అనుసంధానం చేసి, నాణ్యమైన ఉత్పత్తిని సాధించడమే ప్రభుత్వ ఆశయం.

### రెవెన్యూ సదస్సులపై సీఎం సమీక్ష

రెవెన్యూ సదస్సులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తృతంగా సమీక్షించారు. దాదాపు 1.00లక్షకు పైగా పిటిషన్లు ఈ సదస్సుల్లో వచ్చాయి. 22ఎ, ల్యాండ్ సర్వే వివాదాలు, ల్యాండ్ రికార్డులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. రెవెన్యూ సదస్సులు పూర్తయ్యేంత వరకూ వేచి ఉండకుండా, సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉన్న పిటిషన్లను వెంటనే పరిష్కరించా లని సీఎం ఆదేశించారు. క్యాబినెట్ దృష్టికి తీసుకు రావాల్సిన విషయాలు ఉంటే వెంటనే తీసుకురావా లని ఆదేశించారు. ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు నిబంధనలను సరళతరం చేసేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందుకోసం రెవెన్యూ, పరిశ్రమలు, ఆర్థిక, పురపాలక శాఖ మంత్రులతో ఒక రాష్ట్ర స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు.

### ఆర్థిక ఇబ్బందులున్నా..

గత ప్రభుత్వం అనుసరించిన విధ్వంస విధానాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో ఘోరంగా మారింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి దాదాపు రూ.40 వేల కోట్ల మేర పెండింగ్ బిల్లులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. ఈ ఆరు మాసాల కాలంలో వీటన్నింటినీ చెల్లించుకుంటూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా పలు కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. సామాజిక భద్రతా పింఛన్‌ను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచింది. వికలాంగుల పింఛన్లను కూడా పెంచింది. కొన్ని లక్షల పేదల కడుపులు మూడు పూట్లా నింపే విధంగా అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పాటు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున తల్లుల ఖాతాలో నగదు జమ చేస్తారు. పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు రాష్ట్రంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.10 వేలు కలిపి ఇస్తుంది. మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో ఇచ్చే భృతి కింద గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా దానిని రూ.20 వేలకు పెంచి ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో మత్స్యకారులకు అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. మెగా డీఎస్సీ ద్వారా ప్రకటించిన 16,500 పోస్టులను వచ్చే విద్యా సంవత్సరానికల్లా భర్తీ చేస్తారు.

### ప్రధాని పర్యటన దిగ్విజయానికి కమిటీ

ఈ నెల 8 వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోదీ విశాఖలో ప్రర్యటించనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం కూటమి పార్టీల సమన్వయంతో ఒక పొలిటికల్ కమిటీని ఏర్పాటు చేసి జన సమీకరణతో పాటు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.

విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌లో ప్రధాన మంత్రి బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తారు. అంతకు ముందు సంపత్ వినాయక దేవాలయం నుండి మీటింగ్ జరిగే ఆంధ్ర విశ్వవిధ్యాలయం వేదిక వరకూ రోడ్ షో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్‌టీపీసీ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎన్‌టీపీసీ మూడు దశల్లో రూ.65,370 కోట్ల పెట్టుబడులు పెడుతుంది. అదే విధంగా కృష్ణపట్నం ఇండస్ట్రీయల్ హబ్ కు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు. రూ.1518 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును తొలి దశలో 2,500 ఎకరాల్లో ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. నక్కపల్లిలో 2001.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.1876.66 కోట్ల విలువైన బల్కు డ్రగ్ పార్కుకు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ పార్కులో రూ.11,542 కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. తద్వారా 54 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు.

ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా పాల్గొన్నారు.

---

## నేరాల నియంత్రణే

# ప్రభుత్వ లక్ష్యం



- గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం
- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలి
- ప్రొబేషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలతో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): నేరాల నియంత్రణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ఐదేళ్లు రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్న శాంతి భద్రతలను గాడిలో పెట్టాలని శిక్షణ పూర్తిచేసుకున్న ప్రొబేషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరేందుకు సిద్ధంగా వున్న ఏఎస్పీలు, డీఎస్పీలు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. వారితో జరిపిన సమావేశంలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలు ఇచ్చారు. గతంలో రౌడీలు రాజకీయ పార్టీల్లోకి వచ్చినా పార్టీలు మద్దతు తెలిపేవి కావు. కానీ నేడు నేరస్తులే రాజకీయ ముసుగు వేసుకున్నారు. మొన్నటివరకు సోషల్ మీడియాలో ప్రత్యర్థులను-వారి కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇప్పుడు నియంత్రిస్తున్నాం. గత ఐదేళ్లలో కొందరు కళంకిత పోలీసు అధికారులు కూడా ఇష్టారీతిన వ్యవహరించి వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. పోలీసులను శాంతి భద్రతల కోసం కాకుండా రాజకీయ నేతలపై కక్ష తీర్చుకోవడానికి గత ప్రభుత్వం ఉపయోగించుకుంది. గంజాయి, డ్రగ్స్‌కు నిలయంగా రాష్ట్రాన్ని మార్చేసింది. రాష్ట్రం నుంచే అన్ని చోట్లకు పంపిణీ జరిగేది. దీంతో నేరాల సంఖ్య పెరిగిపోయింది. గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయడంపైనా దృష్టిపెట్టాం. మీరు కూడా ఎక్కడా విధుల్లో రాజీ పడొద్దు. గంజాయి రవాణా, బెల్ట్ షాపులు నిర్వహణ, ఇసుక అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయండి

సైబర్ నేరగాళ్లు కూడా రానున్న రోజుల్లో మీకు సవాల్ గా మారతారు. వారికంటే మెరుగ్గా ఆలోచించినప్పుడే నేరాలను అరికట్టగలుగుతారు. నేరస్థులకు మీరు ఎక్కడా అవకాశం ఇవ్వొద్దు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. నా అంచనాలకు అనుగుణంగా మీరు పని చేయాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఉండాలి. గతంలో పోలీసులకు టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాం. బాడీ ఓర్న్ కెమెరాలు, సీసీ కెమెరాలు, వంటి పరికరాలు తెచ్చాం. తద్వారా నేరస్థు లను గుర్తించడంతో నేరాల సంఖ్య తగ్గింది. కానీ గత ఐదేళ్లు వాటిని నిర్వీర్యం చేశారు. మహిళలు, చిన్నా రులపై కొందరు మానవత్వం మరిచి అఘాయిత్యాల కు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. అసాంఘిక కార్యకలపాలను కట్టడి చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టంగా ఆదేశించారు.

# కోటిమంది కార్యకర్తలకు బీమా

- టీడీపీ సభ్యత్వంతో రూ.5లక్షల ప్రమాద బీమా
- ఇన్సూరెన్స్ కంపెనీలతో అవగాహన ఎంఓయూ
- పార్టీ తరపున జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సంతకం
- జనవరి 1నుంచే బీమా వర్తించేలా ఒప్పందం
- ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు బీమా రక్షణ



అమరావతి (చైతన్యరథం): మరికొద్ది రోజుల్లో టీడీపీ సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా ఇన్సూరెన్స్ కంపెనీతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు మంత్రి లోకేష్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మ్యాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం ఈ ఏడాది జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు కోటిమంది కార్యకర్తల బీమా కోసం రూ.42కోట్ల రూపాయలు ప్రీమియం మొత్తాన్ని పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138 కోట్లు ఖర్చుచేశారు. గత అరాచక ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. మృతి చెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరా బాద్‌తోపాటు కృష్ణాజిల్లా చల్లిపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబ సభ్యుల మాదిరి పార్టీ కేడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేష్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## కార్యకర్తల సంక్షేమం.. టీడీపీ ధ్యేయం

- సభ్యత్వం తీసుకున్న కోటి మందికి రూ.5లక్షల ప్రమాద బీమా
- ప్రమాద బీమా పొందేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ

అమరావతి (చైతన్యరథం): దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉంది. పార్టీ కోసం ప్రాణమిచ్చే కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుంది. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయ కర్తగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక వారికి విద్య, ఉద్యోగ, వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. గత ఏడాది ఏడాది అక్టోబర్ 26న ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ 31తో ముగియాల్సి ఉన్నప్పటికీ ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15రోజులు పొడిగించారు.

ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో దాదాపు కోటి మంది వరకు సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుంది. ఈ మేరకు కోటి మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేందుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటికే యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మ్యాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. కార్యకర్తలు ప్రమాద బీమా పొందేందుకు అవసరమైన పత్రాలు, మార్గదర్శకాలను తెలుగుదేశం పార్టీ తాజాగా జారీ చేసింది.

### ప్రమాద బీమా పొందడానికి అవసరమైన పత్రాలు

ప్రమాద బీమా పొందేందుకు బాధిత కుటుంబం ఎఫ్ఐఆర్ కాపీతో పాటు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంతకం, స్టాంప్‌తో కూడిన ఫిర్యాదు లేఖ, శవ పంచనామా, పోస్ట్ మార్టమ్ నివేదిక, మండల రెవెన్యు అధికారి జారీ చేసిన అసలు మరణ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం(ఫ్యామిలీ సర్టిఫికెట్) సమర్పించాల్సి ఉంటుంది. వీటితో పాటు ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అందించాలి. న్యూస్ పేపర్ కటింగ్‌లు, ప్రమాదం జరిగినప్పుడు తీసిన 2 ఫోటోలను జత చేయాలి. వీటితో పాటు నామినీ ఆధార్, ఓటర్ కార్డ్, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్, పాన్ కార్డు అందించాలి. ఆయా పత్రాలన్నీ ఒక సెట్ ఒరిజినల్, 2 సెట్లు జిరాక్స్ కాపీలు జతపరచాలి. ఏదైనా ప్రమాదంలో వ్యక్తి మరణించినప్పుడు 15 రోజుల్లో ఆ సమాచారం తెలియపరచాలని, ప్రమాదం జరిగిన 30 రోజుల్లోగా నామినీ స్వయంగా డాక్యుమెంట్లు తీసుకుని గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సంప్రదించాలని వెల్లడించింది. మరింత సమాచారం కోసం 7306299999 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపింది.

## ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా..

# రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు



- 7.5 లక్షల మందికి ఉపాధి లక్ష్యం
- ఏపీ విద్యుత్ సంస్థలు దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలి
- సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో విద్యుత్‌రంగానికి పూర్వవైభవం
- ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి (చైతన్యరథం): ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ–2024 ద్వారా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్కో ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబుతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా అధిక విద్యుత్ ఉత్పత్తి కోసం, వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు, విద్యుత్ సంస్థల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏపీ ట్రాన్స్‌కో, జెన్కో అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వం విద్యుత్ శాఖను సంస్కరించే దిశగా అడుగులు వేస్తోందన్నారు. సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనించేందుకు ఎన్నో కార్యక్రమాలకు నాంది పలుకబోతుందని మంత్రి చెప్పారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ– 2024 తీసుకుని వచ్చిందన్నారు. దీని ద్వారా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఏపీ ట్రాన్స్‌కో రూ.15,729 కోట్ల విలువైన ప్రాజెక్టులను అమలు చేస్తుందని, దీని ద్వారా 71 సబ్ స్టేషన్లు, 16,507 ఎంవీఏ ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యం, 4696 సీకేఎం టాన్స్‌మిషన్ లైన్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకంలో పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టుల (పీఎస్‌పీ) రంగంలోకి ఏపీ జెన్‌కో అడుగుపెట్టిందని, ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఎగువ సీలేరులో 1350 మెగావాట్ల సామర్థ్యంతో సొంతంగా పీఎస్‌పీ నిర్మించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పీక్ లోడ్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని దశల వారీగా 5000 మెగావాట్ల సామర్థ్యంతో సంయుక్త భాగస్వామ్యంలో ఐదు పీఎస్‌పీలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీ తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోవడం ఏపీ విద్యుత్ రంగంలోనే కీలక ముందడుగు అని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో, నాణ్యమైన విద్యుత్ సరఫరాలో అంకితభావం, నిబద్ధతను కనబరుస్తూ.. ఆంధ్రప్రదేశ్‌ను విద్యుతాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని.. ఈ క్రతువులో ట్రాన్స్‌కో, జెన్‌కోల భాగస్వామం అత్యంత కీలకమన్నారు. ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో పేరు ప్రతిష్టలు దేశ వ్యాప్తంగా ఇనుమడింప చేసేలా, ఏపీ విద్యుత్ ఉత్పత్తి సంస్థలను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా, సమష్టిగా అంకిత భావంతో కృషిచేయాలని పిలుపునిచ్చారు. కొత్త ఏడాదిలో విద్యుత్ సంస్థలు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేలా సిబ్బంది ముందడుగు వేయాలని మంత్రి గొట్టిపాటి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏపీట్రాన్స్‌కో డైరెక్టర్ ఏకేవీ భాస్కర్, ఏపీజెన్‌కో డైరెక్టర్లు ఎం.సుజయ్ కుమార్ (హైడెల్/ఎఫ్ఏసీ), పీ అశోక్ కుమార్ రెడ్డి (థర్మల్/ఎఫ్ఏసీ), పీ నవీన్ గౌతమ్ (హెచ్ఆర్/ఎఫ్ఏసీ), ట్రాన్స్‌కో, జెన్‌కో చీఫ్ ఇంజనీర్లు, సీజీఎంలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి

# కలిసి పనిచేద్దాం

- సీఎం చంద్రబాబుకు అండగా ఉందాం
- ఉద్యోగులకు మంత్రి సవిత పిలుపు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి పనిచేద్దామని ఉద్యోగులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను గురువారం పలు ఉద్యోగ సంఘ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగులు తీవ్ర వేధింపులకు గురయ్యారన్నారు. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులు సైతం అందలేదన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి, జైలు పాలు చేశారన్నారు. చివరికి జీతాలు, పెన్షన్లు సైతం సకాలంలో వచ్చిన సందర్భం లేదన్నారు. ఇటువంటి సమయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, అధికారంలోకి రాగానే ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుందన్నారు. ప్రస్తుతం గాడి తప్పిన రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబుకు అండగా నిలిచి,రాష్ట్రాభివృద్ధికి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ ప్రతినిధులు బొప్పరాజు వెంకటేశ్వరరావు, ఇతర ఉద్యోగ సంఘ నాయకులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు..

# ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

- మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- వారంలో మూడు రోజులు ప్రతి మండలంలో సేవలు
- మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి చొరవతో ఏర్పాటు
- రూ.2 కోట్ల నిధులు అందించిన బెల్




అమరావతి (చైతన్యరథం): కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్‌ను గురువారం రాత్రి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి చొరవతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ. 2 కోట్ల నిధులతో ఈ వాహనాన్ని ఏర్పాటు చేసింది. ఈ వాహనం కృష్ణా జిల్లా పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు సేవలు అందించనుంది. మహిళల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తించేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు ఇందులో ఉన్నాయి. ఈ వాహనంలో ఏడు రకాల పరికరాలు అమర్చారు. వారంలో మూడు రోజులపాటు ఒక మండల పరిధిలోని గ్రామాల్లో సంచరిస్తూ అల్ట్రా సౌండ్, మెమోగ్రామ్, రక్త పరీక్షలు, ఎక్స్ రే, కెమికల్ అనాలసిస్, కొలనోస్కోపీ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. ఈ సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ద్వారా ఏడాదికి 40 వేల మరణాలు అరికట్టవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రజల కోసం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిన బెల్ కంపెనీ ప్రతినిధులను, చొరవ చూపిన ఎంపీ వల్లభనేని బాలశౌరిని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ాఅభినందించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి తక్షణం చికిత్స అందించేందుకు ఈ వాహనం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార రాజా, కాగిత కృష్ణప్రసాద్, వెనిగెండ్ల రాము, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రాష్ట్ర మెడికల్ డెవలప్మెంట్ సర్వీసెస్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారులు, జిల్లా జనసేన నాయకులు పాల్గొన్నారు.





## పీవీపై రాసిన పుస్తకం సీఎం చంద్రబాబుకు బహూకరణ



అమరావతి(చైతన్యరథం): భారతదేశపు 9వ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహా రావు మీద ఢిల్లీ ఆంధ్రజ్యోతి చీఫ్ బ్యూరో అప్పరుసు కృష్ణారావు రచించిన పుస్తకాన్ని గురు వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

### దేశప్రతిష్ట పెంచిన క్రీడాకారులకు..

## ఖేల్‌రత్న పురస్కారాలు హర్షణీయం

- ఎంపికైన నలుగురికి సీఎం చంద్రబాబు అభినందనలు
- అర్జున అవార్డు గ్రహీతలకూ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ఖేల్‌రత్న, అర్జున్ అవార్డులకు ఎంపికైన క్రీడాకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. దేశ ప్రతిష్టను పెంచిన నలుగురు క్రీడాకారులను మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్‌రత్న అవార్డుకు ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. ఖేల్ రత్న పురస్కారానికి ఎంపికైన..ఎయిర్ గన్ షూటింగ్‌లో ఒలింపిక్స్ పతక విజేత మను బాకర్, భారతీయ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్, హాకీలో ఒలింపిక్ పతక విజేత టీమ్ సభ్యుడు, హాకీ క్రీడాకారుడు హర్మన్ ప్రీత్ సింగ్, పారా అథ్లెటిక్స్‌లో ఒలింపిక్ పతక విజేత ప్రవీణ్ కుమార్‌లను అభినందిస్తున్నానన్నారు. చదరంగంలో బాల్యం నుంచే ప్రతిభ కనబరుస్తూ, చిన్న వయసులో గ్రాండ్ మాస్టర్ అయిన గుకేష్ 2024 చెస్ టోర్నమెంట్‌లో విశ్వ విజేతగా నిలిచిన విషయం మనకు తెలిసిందే అన్నారు. ప్రతిష్టాత్మక ఖేల్ రత్న అవార్డును అందుకుంటున్న గుకేష్, తన ప్రతిభతో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. అలాగే అర్జున అవార్డ్ గ్రహీతలు విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజీ, వరంగల్‌కు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలియజేశారు.

# రజకుల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఉద్ఘాటన
- మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి



అమరావతి (చైతన్యరథం): రజకుల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత అన్నారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాలతోనే రజకులకు మేలు జరుగుతోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు రజకుల ఉన్నతికి పలు పథకాలు అమలు చేశారన్నారు. 1995-2004, 2014-19 మధ్యకాలంలో రజకుల అన్ని విధాలా అభివృద్ధి చేసేలా పథకాలు అమలు చేశారన్నారు. స్వయం ఉపాధి కోసం ఆదరణ పథకం పేరుతో రజకులకు అవసరమైన పనిముట్లు, పాత్రలు అందజేశారన్నారు. సొసైటీలు ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు అందజేశారన్నారు. దోబీఘాట్ల నిర్మాణం చేపట్టామని, 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించామన్నారు. తరవాత వచ్చిన జగన్ అన్ని కులాల మాదిరిగానే రజకులకు సైతం తీవ్ర అన్యాయం చేశారన్నారు. టీడీపీ అమలు చేసిన పథకాలను నిలిపేసి, జగనన్న చేదోడు పేరుతో ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో, రజకులకు మంచిరోజులు వచ్చాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రికి మంత్రి దిశానిర్దేశం చేశారు. తనకు చైర్‌పర్సన్‌గా అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు, అందుకు సహకరించిన మంత్రి సవితకు ఈ సందర్భంగా సావిత్రి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని, ప్రభుత్వ పథకాలను అర్హులకే చేర్చేలా కృషి చేస్తానని సావిత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు రద్దు

- చంద్రబాబు నిర్ణయంతో రైతుల్లో ఆనందం
- గత ప్రభుత్వంలో కమీషన్ల కోసమే ఆమోదం
- షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు కట్టబెట్టిన జగన్‌రెడ్డి
- విద్యుత్ ఆదా అంటూ ఊదరకొట్టి అబద్ధాలు
- ప్రయాస్ ఎనర్జీ నివేదికతో వాస్తవాలు బట్టబయలు
- దోపిడీ ప్లాన్‌కు చెక్ పెట్టిన కూటమి ప్రభుత్వం



మన దేశంలో వ్యవసాయమే ప్రధాన జీవనోపాధిగా కొనసాగుతోంది. వ్యవసాయం లోనే సాయం ఉంది.. ప్రతి రైతుకు సాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారి ఎప్పటికప్పుడు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వాల ముందు ఒక ప్రధాన బాధ్యత. అయితే, ఈ సాంకేతిక యుగంలో విద్యుత్ వినియోగానికి స్మార్ట్ మీటర్ల ప్రవేశపెట్టడాన్ని అసరాగా తీసుకున్న గత వైసీపీ ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడి స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. 18.58 లక్షల కనెక్షన్లు స్మార్ట్ మీటర్లు ఏర్పా టుకు చర్యలు చేపట్టింది. వీటి విలువ రూ.6500 కోట్లు.. అంటే ఒక్కొక్క స్మార్ట్ మీటరు కు సుమారుగా రూ.35,000 వరకు ఖర్చు చేసింది. 2 శాతం అదనపు రుణం కోసమే మీటర్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పుకున్నా నిర్వహణ పేరుతో పెద్దఎత్తున దోపిడీకి వేసిన ప్లాన్‌ను కూటమి ప్రభుత్వం నీరుగార్చడంతో షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు బిగ్ షాక్ తగిలిన ట్లయింది. స్మార్ట్ మీటర్ల ద్వారా రైతులపై ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల మీద ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.

### కమీషన్ల కోసమే స్మార్ట్ మీటర్లకు ఆమోదం

ఏపీలో స్మార్ట్ మీటర్ ధర రూ.10,000 నుంచి రూ.12,000 వరకు ఉంటుంది. తమిళనాడులో రూ.4,500, తెలంగాణలో రూ.5,500, కర్ణాటకలో రూ.5,000. దీని ప్రకారం చూస్తే ఒక్కు స్మార్ట్ మీటర్ల కొనుగోలు విషయంలో ఎంతలా అవినీతి పాల్పడ్డారో అర్థమవుతుంది. సుమారు రూ.2000 కోట్ల వరకు అవినీతికి పాల్పడినట్లు సమాచారం. కమీషన్ల కోసమే జగన్‌రెడ్డి పాలనలో స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనకు ఆమోదం తెలిపారన్న విమర్శలూ వచ్చాయి. ఈ ప్రాజెక్టు కింద 18.58 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా రైతుల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. స్మార్ట్ మీటర్లతో తమపై అదనపు ఆర్థిక భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా జగన్‌రెడ్డి స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ఎలాంటి ప్రయోజనా లు ఉంటాయనే దానిపై పైలెట్ ప్రాజెక్టులు లేకుండానే ముందుకు వెళ్లింది. రైతులు, ప్రజా సంఘాల వ్యతిరేక తను సైతం పట్టించుకోకుండా రైతుల నుంచి వచ్చే వ్యతిరేకత ను కప్పిపుచ్చుకునేందుకు అంగీకార పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టించినట్లు అప్పట్లో విమర్శలు సైతం వచ్చాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్ల కనెక్షన్ల ప్రతిపాదనను రద్దు చేసింది. దాంతో రైతుల కళ్లలో సం తోషం కనిపిస్తోంది. ఈ నిర్ణయంతో ఆర్థిక భారం తగ్గి..కరెంట్ బిల్లు తగ్గుతుందని ఆనందంగా ఉన్నారు.

### స్మార్ట్ మీటర్ల అవసరమే లేదు: ప్రయాస్ నివేదిక

"వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెడితే విద్యుత్ ఆదా అయింది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టుతో ఇది రుజువైంది" అంటూ గత వైసీపీ ప్రభుత్వం ఊదరగొట్టింది. ఈ మాటల్లో నిజం లేదని.. పైగా ప్రజాధనం వృథా అని పైలెట్ ప్రాజె క్టుపై ప్రఖ్యాత ఇంధన పరిశోధన సంస్థ ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ (పీఈజీ)తో ఆర్థికశాఖ చేయించిన అధ్యయనంలో తేలింది. పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర మీటరింగ్, ఫీడర్ మీట రింగ్ విధానంలో కొద్ది మొత్తం అదనపు ఖర్చుతో విద్యుత్ ఆడిట్‌కు అవకాశం ఉందని పీఈజీ నివేదికలో పేర్కొంది. దీని ఆధారంగా వ్యవసాయ విద్యుత్ వినియోగం, నష్టాలను తేలిగ్గా అంచనా వేయొచ్చని అని పీఈజీ చెప్పినా.. భారీ మొత్తం వెచ్చించి ప్రజలపై భారం వేయడానికే జగన్ ప్రభుత్వం మొగ్గుచూపింది. శ్రీకాకుళం జిల్లాలో పైలెట్ ప్రాజె క్టుగా 28 వేల మోటార్లకు ఐఆర్‌డీఏ మీటర్లు అమర్చి వాటి ద్వారా ఏడాదిలో రైతుల కోసం ప్రభుత్వం చెల్లించే రాయితీ మొత్తంలో 28-36% ఆదా చేయగలిగామని లెక్కలు చూపి..స్మార్ట్‌మీటర్లకు పెట్టే రూ.6,500 కోట్లను ఐదేళ్లలో వెనక్కి రాబట్టుకోగలమని సమర్థించుకునే ప్రయత్నాన్ని గత ప్రభుత్వం చేసింది.

### టెండర్లు జగన్‌రెడ్డి బినామీకే

షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్.. ఈ సంస్థ గురించి మాట్లాడాలంటే వైసీపీ అధికా రంలోకి రాకముందు.. వచ్చిన తరువాత అని చెప్పుకునే స్థితికి గత ప్రభుత్వం తీసుకు వచ్చింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ హవా మామూలుగా లేదు. ఈ సంస్థ ముందు ఎటువంటి నిబంధనలు పనిచేయవు. ఈ సంస్థ తన బినామీ నర్రెడ్డి విశ్వేశ్వరరెడ్డి కడప జిల్లాకు చెందిన వారే కావడం గమనార్హం. 18.58 లక్షల వ్యవసా య మోటార్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు కాంట్రాక్ట్, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు, కేంద్రం టెండ ర్లు పిలిచిన సోలార్ ప్యానళ్ల తయారీ ప్రాజెక్టు సహా కేవలం ఏడాదిలోనే రూ.92 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ఆ సంస్థకే దక్కాయంటే దానికి కారణం జగన్‌రెడ్డి ప్రభుత్వం. అస్మదీయులకు ఏ రకంగా దోచిపెట్టారో చెప్పడానికి షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు చేకూరిన లబ్ధే ఉదాహరణ. ఈ కాంట్రాక్ట్‌ను కట్టబెట్టి కనీవినీ ఎరుగని ధరలను చెల్లించేందుకు పెద్ద కథే నడిపింది. మొదట మీటర్ల తయారీ కంపెనీలు బిడ్లు వేయాలని నిబంధన పెట్టినప్పటికీ దాన్ని తీసేసింది. కనీసం రూ.వెయ్యి కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న కంపెనీకే అర్హత కల్పిస్తూ డిస్కంలు నిబంధనలు మార్చేశాయి. దీంతో షిర్డీసాయి సంస్థకు మీటర్లు, అనుబంధ పరికరాల తయారీ యూనిట్లు లేకపోయినా బిడ్ దాఖలుకు అనుమతి లభిం చింది. మీటర్లనే తయారు చేస్తున్న ఓ మాదిరి కంపెనీలు కొత్త నిబంధనలతో అర్హత కోల్పోయాయి. ఆదానీ కంపెనీ పాల్గొన్నా అది ఎల్2గానే మిగిలిపోయింది. వైసీపీ ప్రభు త్వ హయాంలో పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టులను కూడా షిర్డిసాయికే కట్టబెట్టింది. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉండగా కడపను ఆనుకుని సీపీ బ్రౌన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిటీ పేరుతో ఐటీ సెజ్ ఏర్పాటుకు 52.45 ఎకరాలను నోటిపై చేసి వసతులను కూడా కల్పించింది. అందులో 49.8 ఎకరాలను షిర్డీసాయి సంస్థకు కేవలం రూ.42.48 కోట్ల కే జగన్ సర్కారు కట్టబెట్టింది. ఆ భూముల మార్కెట్ విలువ ప్రస్తుతం రూ.150 కోట్ల వరకు ఉంటుంది.


### చంద్రబాబు రైతుల పక్షపాతి

తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర విశేషం. రైతుల పక్షపాతిగా ఆయన తీసుకున్న చర్యలు ప్రశంసనీయం. తన పాలనా కాలంలో రైతుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతు రుణమాఫీ, నీటి పారుదల ప్రాజెక్టులు, రైతు భరోసా వంటి కార్యక్రమాలు ఆయనకు రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. నదుల అను సంధానంతో సాగునీటిని అందించేందుకు కృషి చేశారు. రైతులకు మార్కెటింగ్ సౌకర్యా లు, నూతన సాంకేతికత వినియోగం, ఆర్థిక సహాయం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చారు. ఈ చర్యలు రైతుల్లో ఆయనపై అపారమైన అభిమానాన్ని, నమ్మకాన్ని కలిగిం చాయి. అందుకే రైతుల పక్షపాతిగా చంద్రబాబు తన మార్క్ చాటుకున్నారు.

**- సాయికల్యాణ్, అనలిస్ట్**

# ఢిల్లీలో 13 నుంచి తొలి ఖోఖో ప్రపంచ కప్

## పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి



అమరావతి (చైతన్యరథం): దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న తొలి ఖోఖో ప్రపంచ కప్ పోస్టర్‌ను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. తొలి ఖో ఖో ప్రపంచ్ కప్ భారత్ వేదికగా ఈ నెల13-19 తేదీల మధ్య జరగనుంది. ఈ నేపథ్యంలో సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో అద్దంకి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బీసీహెచ్ గరటయ్య అధ్వర్యంలో గురువారం ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్‌ను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. దేశ రాజధానిలో ఖోఖో ప్రపంచ కప్ నిర్వహిస్తుండటాన్ని మంత్రి ప్రశంసించారు. ఈ ఆట ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుండటం సంతోషంగా ఉందన్నారు.

వారం రోజుల పాటు జరిగే ఖో ఖో ప్రపంచ కప్‌లో టోర్నమెంట్‌లో 21 పురుషుల, 20 మహిళల జట్లు పోటీపడతాయి. మొత్తం 24 దేశాల జట్లు టోర్నమెంట్ కోసం భారత్‌కు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖో ఖో అభిమానులకు ఈ ఆటలోని అనుభవాన్ని ఈ టోర్నమెంట్ అందించనుందని, ఆటగాళ్లందరికీ సమాన అవకాశాలను అందించడంపై దృష్టి సారిస్తోందని అందుకే, పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన వేదికను ఏర్పాటు చేశామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రికి శుభాకాంక్షల వెల్లువ



నూతన సవంత్సరం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, చేనేత, జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, కమిషనర్ రేఖారాణి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# అర్జున అవార్డ్ తెలుగు వారికి గర్వకారణం

- జ్యోతికి శాప్ చైర్మన్ రవినాయుడు అభినందన
- మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

అమరావతి(చైతన్యరథం):భారత మహిళా అథ్లెట్, విశాఖకు చెందిన క్రీడాకారిణి యర్రాజీ జ్యోతి అర్జున అవార్డుకు ఎంపిక వ్వడం తెలుగువారంతా గర్వించదగ్గ విష యమని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. జాతీయ క్రీడా పురస్కారాలను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మన తెలుగు బిడ్డను అర్జున అవార్డుకు ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు అథ్లెట్ జ్యోతికి మాత్రమే కాదు మన తెలుగువారి విజ యంగా భావించాలని తెలిపారు. క్రీడల పట్ల ఆమెకున్న అంకితభావం, పట్టుదలకు ఈ అవార్డు మంచి ప్రోత్సాహమన్నారు. ఈ సందర్భంగా అర్జున అవార్డుకు ఎంపికైన జ్యోతికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించా లని, యువతకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు.

# విభిన్న ప్రతిభావంతుల స్థలం కబ్జా

- పల్నాడులో వైసీపీ నేతల నిర్వాకం
- అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారు
- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన కంభంపాటి, ఆరిమిల్లి





మంగళగిరి(చైతన్యరథం):విభిన్న ప్రతిభావంతులకు 1992లో ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వంలో కబ్జా చేసి అడిగితే తమను చంపేస్తామని బెదిరిస్తు న్నారని పల్నాడు జిల్లా గురజాలకు చెందిన ఆనందరావు గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. యాచనతో బతుకు తున్న తమ స్థలం కొట్టేసిన వైసీపీ భూ కబ్జాదారులపై చర్యలు తీసుకుని తమ స్థలం తమ కు ఇప్పించాలని వినతిపత్రం అందజేశాడు. మాజీ రాజ్యసభసభ్యుడు కంభంపాటి రామ్మోహన్, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అర్జీలు స్వీకరించారు.

– పెదకాకాని మండలం నంబూరులో ఉన్న తన పొలం అమ్మకానికి మహేశ్వరరెడ్డి అనేవ్యక్తి తమ వద్ద నుంచి రూ.12 లక్షలు అడ్వాన్స్‌గా డబ్బులు తీసుకున్నాడని.. మిగిలిన డబ్బులు తీసుకెళ్లి పొలం అగ్రిమెంట్ చేయమంటే చేయకుండా తమను ఇబ్బంది పెడుతున్నాడని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన పల్లా వెంకటేశ్వర రావు ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకుని పొలాన్ని అగ్రిమెంట్ చేసేలా చూడాలని కోరాడు.



**ఇంటిని దహనం చేసిన వారికి పోలీసుల అండ**

– చిత్తూరు జిల్లా సదుం మండలం చెరుకువారిపల్లి గ్రామానికి చెందిన రెడ్డప్ప రెడ్డి సమస్యను వివరిస్తూ గత వైసీపీ ప్రభుత్వంలో తమ పొలంలో ఉన్న ఇంటిని అందులో ఉన్న సామగ్రిని పూర్తిగా తగలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశాడు. స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇస్తే తీసుకోకుండా నిందితులకే వత్తాసుగా తమపైనే తిరిగి కేసుపెట్టారని ఫిర్యాదు చేశారు.

దీనిపై విచారణ జరిపి అసలు నిందితులకు శిక్షపడేలా చేసి వారికి సహకరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– గుంటూరులో తాను కొనుగోలు చేసిన స్థలాన్ని అక్రమంగా మరొకరి పేరు మీద కు మార్చారని.. ఈ అక్రమానికి ఒడిగట్టిన మోసగాళ్లపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని సికింద్రాబాద్‌కు చెందిన చీకటి నవీన్ ఫిర్యాదు చేశాడు.

**డబ్బిచ్చినా భూమి రిజిస్ట్రేషన్ చేయలేదు**

– తాము ప్రకాశం జిల్లా పొదిలి మండలంలో అంభవరపు నారాయనరెడ్డి అనే వ్యక్తి వద్ద 4 ఎకరాలు పొలం కొనుగోలు చేసి అందులో రెండు ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని, మిగిలిన భూమిని రిజిస్టర్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని గుంటూరు జిల్లా రెడ్డిపాలెంకు చెందిన పోకా నాగేంద్రమ్మ ఫిర్యాదు చేశారు. అటు మిగిలిన డబ్బులు ఇవ్వకుండా, ఇటు భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని సమస్యను పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీంతో నేతలు స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

– గత ప్రభుత్వంలో కానిస్టేబుల్ అభ్యర్థుల నియామానికి పెట్టిన పరీక్షా ప్రశ్నాపత్రం లో తప్పులు ఉండటంతో అభ్యర్థులకు మార్కులు తగ్గి అన్ క్వాలిఫై అవటంతో ఈవెంట్స్‌కు వెళ్లే అవకాశం కోల్పోయామని పలువురు అభ్యర్థులు విన్నవించారు. ఇదే తమకు చివరి అవకాశమని.. ఇప్పటికే వయసు దాటిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి గత ప్రభుత్వంలో జరిగిన తప్పును సరిచేసి తమకు కానిస్టేబుల్ నియామకాల్లో ఈవెంట్స్ లో పాల్గొనే అవకాశం కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అసభ్య పోస్టులే పనిగా పెట్టుకున్నారా?

- బోరుగడ్డపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు
- బెయిల్ పిటిషన్ కొట్టివేత

అమరావతి (చైతన్యరథం): రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంపై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు బోరుగడ్డ అనిల్‌కుమార్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలంటూ బోరుగడ్డ అనిల్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరగగా.. బోరుగడ్డకు నేర చరిత్ర ఉందని,రౌడీ షీట్ కూడా ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. రెండు కేసుల్లో ఇప్పటికే అతడిపై చార్జిషీట్ దాఖలైందని చెప్పారు. దీంతో హైకోర్టు న్యాయమూర్తి తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అంటూ నిందితుడి తరఫు లాయర్‌ను ప్రశ్నించారు. ఇలాంటి వారిని క్షమించదానికి వీల్లేదని, ముందస్తు బెయిల్ ఇవ్వలేమని జడ్జి వ్యాఖ్యానించారు. బోరుగడ్డ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. గత ప్రభుత్వ హయాంలో బోరుగడ్డ ఐదేళ్ల పాటు అరాచకంగా ప్రవర్తించాడని పోలీసులు కోర్టుకు తెలిపారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన రాందాస్ అథవాలే అనుచరుడినని చెప్పుకుంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడన్నారు. మాజీ సీఎం జగన్‌తో పాటు వైసీపీ నేతలతో అంటకాగుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఇతర నేతలపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టాడని వివరించారు.

వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో బోరుగడ్డ అనిల్ అరాచకానికి హద్దే లేకుండా పోయింది. పోలీసులు సైతం అతనివైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాడు. గుంటూరు నగరానికి చెందిన అనిల్.. జగన్‌ను అన్నా అని సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ వైసీపీతో అంటకాగాడు. జగన్‌కు తొత్తుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలు, ప్రతిపక్షనేతలపై సభ్యసమాజం తలదించుకునేలా సామాజిక మాధ్యమాలు, టీవీ డిబేట్లలో ఇష్టానుసారం దూషణలు చేశాడు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్‌కు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన వారిపై అసభ్యకర పదజాలంతో విరుచుకుపడేవాడు. జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి దూషించేవాడు. అప్పట్లో జగన్ పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు. నాడు అధికార పార్టీ వైసీపీ అండదండలు ఉండటంతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు. జగన్ పేరు చెబుతుండటంతో పోలీసులు సైతం అతని వైపు కన్నెత్తి చూడలేదు..

# రజకుల అభివృద్ధికి కృషి చేస్తా

- రాష్ట్ర రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి
- 15 మంది డైరెక్టర్ల బాధ్యతల స్వీకరణ




అమరావతి(చైతన్యరథం): రజకులు అభివృద్ధి బాటలో పయనించేలా వారికి అన్ని విధాలా అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి.సావిత్రి అన్నారు. గొల్లపూడి బీసీ భవన్‌లో గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఛైర్ పర్సన్ సావిత్రి మాట్లాడుతూ రజకులకు ఈ రోజు సుదినమన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులైన 15మంది చేత ఛైర్‌పర్సన్‌గా తాను ప్రమాణ స్వీకారం చేయించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి వరకు ఏ కార్పొరేషన్ ఛైర్మన్ కూడా ఇలా డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించలేదన్నారు. మా అందరిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రజకులకు అందించి వారికి సమాజంలో ఒక గుర్తింపును తీసుకొస్తానన్నారు. అంతేకాకుండా రజకుల సంక్షేమానికి, ఉపాధికి సంబంధించి ఉన్న జీవోలను అమలు చేసి వారిని వృత్తి పరంగా ప్రభుత్వం మరింత ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో బట్టలు ఉతికే పనిని రజకులకు అప్పగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీని కోసం ఉన్న జీవోలను పట్టిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని అభివృద్ధి ఫలాలు రజకులకు చేరితే వారు అభివృద్ధి బాటలో పయనిస్తారన్నారు. రజకుల స్థలాల్లో లాండ్రీ షాపులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రజకు కులస్తులకు కూటమి సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కుల వృత్తులకు చెందిన పనిముట్లు రజకులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రజకులందరికీ ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానన్నారు.

శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. బీసీలతో మమేకమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీలను ఉన్నత స్థాయికి ముఖ్యమంత్రి చేర్చారన్నారు. 2014–19 మధ్య రజక భవనాలతోపాటు అనేక సంక్షేమ ఫలాలను రజకులకు ముఖ్యమంత్రి అందించారన్నారు. బీసీలకు రూ. 39,000 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. 2019 లో వచ్చిన ప్రభుత్వం బీసీల అభివృద్ధిని తుంగలో తొక్కిందన్నారు.

గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసినవారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేషన్‌లకు నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. తన వంతుగా రజకుల హక్కులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రజకుల అభివృద్ధికి ప్రతి డైరెక్టర్ ఖచ్చితంగా పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పదవికి వన్నె తీసుకురావాలని కోరారు.

తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం డైరెక్టర్ల చేత ఛైర్ పర్సన్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి రజక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యారంగ విధ్వంసకుడు జగన్!



స్వార్థం రాజ్యమేలితే రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే అని జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలన నిరూపించింది. విద్యారంగ అభివృద్ధికి తానో టార్చ్ బేరర్‌గా సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్న జగన్‌రెడ్డికి నువ్వు టార్చ్ బేరర్ కాదు "విద్యారంగానికి డిస్ట్రక్టర్" అని కేంద్రం యూడైస్ ప్లస్ 2023-24 నివేదిక చాచికొట్టినట్టు చెప్పింది. జగన్‌రెడ్డి తలా తోకాలేని నిర్ణయాలు, అవినీతి, నియంతపోకడలతో విద్యావ్యవస్థను ఏ విధంగా విధ్వంసం చేశాడో కేంద్ర నివే దికలో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్తమైన సంస్కరణలతో 12,611 పాఠశాలలు ఏకోపాధ్యాయ బడులుగా మారాయని కేంద్రం ఆందోళన వ్యక్తం చేయడమే ఇందుకు నిదర్శనం. నిత్యం తానో లోకోద్ధారకుడిగా, విద్యారంగ సంస్కర్తగా చెప్పుకుంటూ అబద్ధాలు వండి వార్చే జగన్‌రెడ్డికి కేంద్ర నివేదిక చెంపపెట్టులాంటిది.

## ఇదేనా నువ్వు చేసిన అభివృద్ధి జగన్‌రెడ్డి?

2022-23లో ఏకోపాధ్యాయ బడులు 12,283 ఉండగా, 2023-24కు అది 12, 611కి పెరిగిందని కేంద్రం వెల్లడించింది. అలాగే జగన్‌రెడ్డి తెచ్చిన బుర్ర తక్కువ జీవో 117 వల్ల రాష్ట్ర విద్యారంగం మునుపెన్నడూ లేని విధంగా ఎంతలా అతలాకుతలం అయిందో కూడా కేంద్రం స్పష్టం చేసింది. 2022-23లో ఒక్కో పాఠశాలలో 140 మంది చేరగా.. 301 పాఠశాలల్లో సున్నా ప్రవేశాలు, మరో 840 చోట్ల టీచర్లు ఉన్నప్ప టికీ పిల్లలు చేరలేదు. 2023-24కు వచ్చేసరికి ఒక్కో పాఠశాలలో 142 మంది చేరగా.. 84 పాఠశాలల్లో సున్నా ప్రవేశాలు, మరో 251 చోట్ల టీచర్లు ఉన్నప్పటికీ పిల్లలు చేరలే దు. రాష్ట్రంలో 3-5 తరగతుల్లో 1.2%, 6-8 తరగతుల్లో 1.1%, 9-12 తరగతుల్లో 10.1% మంది బడి మానేశారు. విద్యారంగాన్ని నాశనం చేయాలని జగన్‌రెడ్డి అవలం బించిన విధానాలతో సుమారు 5.60 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థు లు విద్యకు దూరం అయ్యారు. పేదలను ఉద్ధరించానని చెప్పుకునే జగన్‌రెడ్డి ఇందుకు సమాధానం చెప్పాలి? ప్రభుత్వ రంగంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను బలోపే తం చేయకపోగా తరగతులను తరలించడం, పాఠశాలలను విలీనం చేయడం, నిర్బంధ ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేయడం, ఉపాధ్యాయుల రేషనలైజేషన్ విధానాలతో పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి.

## నాడు-నేడు పేరిట దోపిడీ

విభిన్న ప్రతిభావంతులకు కనీసం మరుగుదొడ్లు కూడా కల్పించలేని నీచపు వ్యక్తి.. ఈ దారుణమైన నిజాన్ని కూడా కేంద్రమే స్పష్టం చేసింది. కేంద్ర నివేదిక ప్రకారం రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు మరుగుదొడ్లు అందుబాటులో ఉన్న పాఠశాలలు కేవలం 17% మాత్రమే. ఇది జాతీయ సరాసరి కంటే చాలా తక్కువ. రాష్ట్రంలో మొత్తం 45,000 ప్రభుత్వ పాఠశాలల్లో గత టీడీపీ ప్రభుత్వం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసింది. అయితే వైసీపీ ప్రభుత్వంలో గుత్తేదార్ల ఎంపిక నుంచి సరఫరా వరకు అనేక అవకతవకలు కారణంగా వాటి నిర్వహణ పట్టించుకోలేదు. ఫలితంగా 31,352 పాఠశాలలో చదివే విద్యార్థులకు నల్లా ద్వారా తాగునీరు, 8,496 బడుల్లో చేతిపంపుల నీరే దిక్కు అయింది. ఇక స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పీల పేరిట జగన్‌రెడ్డి చేసిన దోపిడీ కేంద్ర నివేదికతో తేటతెల్లమైంది. రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనలో 40.2 శాతం పాఠశాలల్లో మాత్రమే అందుబాటులో వర్చువల్ తరగతులు, 18,100 పాఠశాలల్లో మాత్రమే స్మార్ట్ బోర్డులు /వర్చువల్ తరగతులు, 9.5 శాతం పాఠశాలల్లో మాత్రమే డిజిటల్ గ్రంథాల యాలు, 5.7 శాతం పాఠశాలల్లోనే ఆర్ట్, క్రాఫ్ట్ వంటి తరగతుల నిర్వహణకు ప్రత్యేక గదులు ఉన్నాయని కేంద్రం జగన్‌రెడ్డి పాలనలో డొల్లతనాన్ని బయటపెట్టింది. నాడు-నేడు పేరిట జగన్‌రెడ్డి చేసింది ఇదేనా?

## విద్యా ప్రమాణాలు పతనం

చంద్రబాబు పాలనలో విద్యా ప్రమాణాల్లో రాష్ట్రం దేశంలోనే 3వ స్థానం సాధిస్తే.. జగన్‌రెడ్డి తన పాలనలో 19వ స్థానానికి దిగజార్చి కొన్ని తరాలకు నాణ్యమైన విద్యను దూరం చేశాడు. అనేక అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పడిపోయి ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తును అగాధంలోకి నెట్టాయి. ఇంగ్లీష్ మీడియం, స్వంత కంటెంట్, సీబీఎస్ఈ, ఐబీ అంటూ విద్యార్థుల జీవితాలతో బంతాట ఆడుకుని రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజార్చాడు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగులను మోసగించాడు..ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదు. అంతేకాకుండా మద్యం షాపుల ముందు ఉపాధ్యాయులను కాప లా పెట్టించాడు. హామీల అమలును అడిగిన వారిపై కేసులు పెట్టించి ఉపాధ్యాయులను వేధించాడు..జీతాలు సక్రమంగా ఇవ్వకుండా మానసిక క్షోభకు గురిచేశాడు. విదేశీ విద్య పథకాన్ని నీరుగార్చారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తీసివేయించాడు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపాడు. ఎయిడెడ్ విద్యాసంస్థలను నీరుగార్చారు. నాడు-నేడు పేరుతో రంగులు వేసి తీసి రూ.3,000 కోట్లు దోచిందే కాక బైజూస్ పేరిట ప్రజాధనం వృథా చేశారు. విద్యా దీవెన, వసతి దీవెన, చిక్కీలు, కోడిగుడ్లు రూపంలో రూ.6,000 కోట్ల బకాయిలు పెట్టిన జగన్‌రెడ్డికి విద్యార్థుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా?

## మాతృభాష హంతకుడు

మాతృభాషలో విద్యా హక్కును కాలరాస్తూ నిర్బంధ ఇంగ్లీష్ విద్యా విధానాన్ని అమ లు చేసి తల్లిలాంటి మాతృభాషను హత్య చేసి విద్యార్థులకు అటు తెలుగు..ఇటు ఇంగ్లీష్ రాకుండా గందరగోళానికి గురిచేసి వారి బంగారు భవితతో బంతాట ఆడుకుని రాష్ట్రాభి వృద్ధికి కీలకమైన విద్యారంగాన్ని సర్వం భ్రష్టు పట్టించాడు. ఇంగ్లీష్ చదివే 5వ తరగతి విద్యార్థులు 2016లో 47 శాతం ఉంటే 2022కి 42.3 శాతానికి పడిపోయిందంటేనే జగ న్ రెడ్డి తెచ్చిన నిర్బంధ ఇంగ్లీష్ మీడియం రాష్ట్ర విద్యావ్యవస్థను ఎంత దిగజార్చిందో అర్థం చేసుకో వచ్చు. నాటి టీడీపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేశారు.. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేశారు..బాలికలకు సైకిళ్ల పంపిణీని ఆపేశాడు..డిజిటల్ వర్చువల్ క్లాస్‌రూంలు, ఫైబర్ గ్రిడ్ సదుపాయాలు, మున్సిపల్ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్‌రూం లను తీసివేసి ప్రాథమిక, మాధ్యమిక, మోడల్ ప్రైమరీ పాఠశాలలను నిర్లక్ష్యం చేశాడు. విద్యారంగాన్ని కోలుకోలేని విధంగా దిగజార్చి నేడు తనకు అలవాటైన అసత్యాలతో ప్రజ లను మళ్లీ సిగ్గులేకుండా మభ్యపెట్టేందుకు విష ప్రచారం చేస్తున్నాడు.

## విజనరీ లీడర్ నాయకత్వంలో గాడిన విద్యారంగం

జగన్‌రెడ్డి వంటి వినాశకారి పాలన వల్ల గతి తప్పిన విద్యారంగాన్ని గాడిన పెట్టేం దుకు విజనరీ లీడర్ నాయకత్వంలో అహర్నిశలు శ్రమిస్తున్నారు. పాఠశాల భవనాల పునరుద్ధరణ నుంచి విద్యార్థులకు ఆధునిక సాంకేతికతతో కూడిన ఉత్తమ విద్యా అవకా శాలు కల్పించే వరకు ప్రతి అంశంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తోంది. విద్యావ్యవస్థను గత సంక్షోభ స్థితి నుంచి బయటకు తెచ్చి రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా మార్చే లక్ష్యంతో సమగ్ర విధానాలను అమలు చేస్తూ కొత్త దశలోకి తీసుకువెళ్లేందుకు నిరంతర కృషి చేస్తున్నారు. ఈ ఫలితాలతో విద్యారంగం ఇప్పుడిప్పుడే గాడినపడుతోంది.

**- స్వరూప, అనలిస్ట్**

# దీర్ఘకాలిక వ్యాధుల కేటగిరీలో పెన్షన్లపై విచారణ

- **సదరమ్ పత్రాలను నిశితంగా పరిశీలించాలి**
- **వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలి**
- **పరిశీలనకు ప్రత్యేక బృందాల నియామకం**
- **నివేదిక అనంతరం అనర్హుల తొలగింపునకు చర్యలు**
- **వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి కృష్ణబాబు**

అమరావతి(చైతన్యరథం): దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15 వేలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించా లని వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ ఆదేశించారు.

అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి బాపట్ల జిల్లా నుంచి కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమం గా పెన్షన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నట్లు వివరించారు. ఇందుకోసం వైద్య బృందాల ను నియమిస్తామని చెప్పారు. సదరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితం గా పరిశీలించాలని సూచించారు. పరిశీలన కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో వివరాలను నిక్షిప్తం చేయాలని, ఈ విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమిం చాలని ఆదేశించారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించి అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలని సూచిం చారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు.

సోమవారం నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేస్తామని చెప్పారు. నూరు శాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందని వివరించారు. బృందాలను పర్యవేక్షించుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దరఖాస్తులు చేసుకున్న మంచం పట్టిన వ్యాధిగ్రస్తుల దరఖా స్తుల విచారణకు అనుమతులివ్వాలని కలెక్టర్ జె.వెంకటమురళి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విచారణపై పలు సూచనలు చేశారు. బాపట్ల జిల్లాలో ఇప్పటివరకు 1,582 మంది దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన కేటగిరీలో రూ.15 వేలు చొప్పున ప్రతినెలా పింఛన్ పొందుతున్నారని చెప్పారు.

ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్య బృందాల పరిశీలన కోసం సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదే శించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.విజయమ్మ, డీసీహెచ్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శేషుబాబు, గుంటూరు జెడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ, డీఆర్‌డీఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కిడారి



జి.మడుగుల (చైతన్యరథం) : అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని జీసీసీ ఛైర్మన్, మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వెల్లడించారు. మన్యం నుండి తయారు అయ్యే అరకు కాఫీ అనేక దేశాలకు కూడా ఎగుమతి అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా అరకు కాఫీకి ఎంతో డిమాండ్ ఉందని, రైతులు ఎవరూ పంటను తక్కువ ధరలకు దళారులకు అమ్ముకోవద్దని సూచించారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని జీసీసీ గోడౌన్‌ను, జీసీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకును శ్రావణ్ కుమార్ పరిశీలించారు. గోడౌన్‌లోని కొంతభాగం దెబ్బతినడంతో వెంటనే తగిన మరమ్మత్తులను చేపట్టాలని, అందుకు ఎంత ఖర్చు అవుతుందో అంచనాలు సిద్ధం చేయాలని డీఎంను ఆదేశించారు. అనంతరం పెట్రోల్ బంక్‌ను పరిశీలించిన శ్రావణ్ కుమార్ బంక్ సిబ్బందితో కలిసి వాహనదారుల వాహనాల్లో ఆయిల్ నింపారు. బంక్ రికార్డ్‌లను పరిశీలించిన ఆయన... పూర్తి స్థాయిలో రికార్డులు, సేల్స్ రిజిస్టార్, బిల్లులు లేకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. జీసీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ బంక్‌కు ప్రతినెలా రూ.1.80 కోట్ల రాబడి వస్తుందని వాటి లెక్కలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఉబ్బలగరువు గ్రామానికి వెళ్లి అక్కడున్న కాఫీ రైతులతో సమావేశం నిర్వహించారు. కాఫీ పంట దిగుబడులు, అమ్మకాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం కేజీ కాఫీ ధర రూ.280గా నిర్ణయిస్తే... కూటమి ప్రభుత్వం రూ.320 చెల్లిస్తుందన్నారు. అరబిక్ రకానికి చెందిన కాఫీ గింజలను కేజీ రూ.150గా ఉంటే దాన్ని ఇప్పుడు రూ.170కి పెంచామని, రోబాస్ట రకం గింజలకు రూ.80లు గత ప్రభుత్వం చెల్లిస్తే... తాము రూ.100 చెల్లిస్తున్నామని అన్నారు. రైతులు దళారుల నుండి మోసపోకుండా జీసీసీ సిబ్బంది క్లస్టర్ మీటింగ్‌లు నిర్వహించి... రైతులకు అవగాహనా కల్పించాలని ఏపెక్స్ కమిటీ ద్వారా ఇప్పటికే ధరలు పెంచమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి, టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్‌నాయుడు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సొమెలి చిట్టి బాబు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణరాజు, ఎంపీపీ కృష్ణ మూర్తి నాయుడు, హుకుంపేట మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, వంతలా సర్పంచ్ కొండబాబు, గడుతురు సర్పంచ్ సింహాచలం, మాజీ వైస్ సర్పంచ్ రిమలి కొండబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం, పాడేరు అసెంబ్లీ తెలుగుయువత నాయకులు వంజరి చిరంజీవి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రెటరీ కోడా సురేష్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు నాగబ్బాయి, రెడ్డిబాబు, పిన్నయ్య దొర, గబ్బడా కుమారి, కిడారి భీమ్‌బాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ త్రినాథ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సీఎంకు మంత్రి సంధ్యారాణి శుభాకాంక్షలు



అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రశంసనీయమని వివరించారు. ఈ కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించడానికి చంద్రబాబుకు ఆరోగ్యం, ఆయుష్షు భగవంతుడు ప్రసాదించాలని భగవంతుడిని వేడుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం క్షేత్రస్థాయిలో చేసి చూపించిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

# అధైర్యపడకండి అండగా ఉంటాం



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో పలువురిని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి గురువారం పరామర్శించారు. ముందుగా స్థానిక ఆంధ్రప్రభ పత్రిక రిపోర్టర్ శ్రీనివాస్ కొద్దిరోజుల క్రితం ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక సీనియర్ నాయకులు గంటా జగన్నాథం ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్‌రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, నాయకులు రామారావు, మన్మధ, రవి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే శిరీష ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు



రంపచోడవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సంక్షేమం, ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్లు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వారి నాయకత్వం నచ్చే తామంతా వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు అడ్డతీగల మండలానికి చెందిన 250 మంది కుటుంబాల వారు వెల్లడించారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే శిరీష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ సహకారంతో ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డతీగల మండలం నుంచి మూడు పంచాయతీల నుంచి 250 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నియోజకవర్గంలోని అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. ఎప్పటి నుంచో రోడ్డు సదుపాయం సక్రమంగా లేని అడ్డతీగల మంచి డి.భీమవరం మీదుగా రాజవొమ్మంగికి వెళ్లే రహదారికి తారురోడ్డును మంజూరు చేయించడంతో... చాలా ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలా కాకుండా అరాచకాలకు, అన్యాయాలకు తావు లేకుండా పరిపాలన చేస్తానని శిరీష అన్నారు. అభివృద్ధిని కాంక్షించే వారు పార్టీలో చేరవచ్చునన్నారు. నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ మాట్లాడుతూ... వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబులా తాము హత్యా రాజకీయాలు చేయమని, మా పాలనలో ఎవరిని ఇబ్బంది పెట్టమన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు, ఎమ్మెల్సీ అనంతబాబు, డమ్మీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మీడియా ముందుకు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడటం బాధాకరమన్నారు. సోషల్ మీడియాలో పిచ్చిపిచ్చి కామెంట్లు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ తక్కువ కాలంలోనే ఎమ్మెల్యేగా శిరీష చేస్తున్న మంచి పనులకు ప్రజలందరూ మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బీర బాలయోగి, రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, సలాది బాపురాజు, మాజీ సర్పంచ్ వై నిరంజనీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు



అరసవల్లి (చైతన్యరథం): ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం రథసప్తమి ఏర్పాట్లపై ఎమ్మెల్యే గొండుశంకర్, ఎస్పీ కె.మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి క్షేత్రస్థాయిలో ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే నెల 2, 3, 4వ తేదీల్లో జరిగే మూడు రోజుల వేడుకల సందర్భంగా అరసవల్లికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వై.భద్రాజీ, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఎస్పీ వివేకానంద, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, ఇతర అధికారులతో ఏర్పాట్లకు సంబంధించి చర్చించారు. క్యూలైన్ల ఏర్పాటు, తాగునీరు, శానిటేషన్, ప్రసాదాల పంపిణీ, ప్రవేశ మార్గాలు, పార్కింగ్, తదితర విషయాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. డీఎస్పీ వివేకానంద మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో భక్తులు వచ్చేందుకు ప్రత్యేకంగా డమ్మీ క్యూలైన్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. భద్రతా ఏర్పాట్లపై కూలంకషంగా చర్చించారు. కేశఖండన శాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ స్కూల్ వద్ద తాత్కాలిక ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే స్కూల్‌కు ఆనుకుని ఉన్న రెండున్నర ఎకరాల మున్సిపల్ స్థలంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్టు ఈవో వివరించారు. దేవాలయంలో భక్తులు దర్శనానికి వచ్చి పోయే క్యూలైన్ల మార్గాలను, ప్రసాదాల కౌంటర్లను, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంద్రపుష్కరిణి వద్ద గల వైజయంతి కళావేదికను, ఆలయ పరిసర ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.

# రోడ్డు విస్తరణ పనులను వైసీపీ పట్టించుకోలేదు



భీమిలి (చైతన్యరథం): చాలాకాలంగా పెండింగ్లో ఉన్న జీవీఎంసీ 6వ వార్డు రేవళ్లపాలెం టీడీఆర్ లను నెలరోజుల్లో అందజేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్‌తో కలిసి రేవళ్లపాలెంలో పర్యటించారు. 2014-19 లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హైవే నుంచి బక్కన్నపాలెం వెళ్లే మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టామని చెప్పారు. అక్కడక్కడా పెండింగ్లో ఉన్న విస్తరణ పనులను ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చిన ఇళ్ల డెబ్రిస్ తొలగించకుండా స్థానికులు ఆందోళన చేసినా గత ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. టీడీఆర్ లు మంజూరు చేసి సమస్య పరిష్కరిస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నానని తెలిపారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి, మాదాపూర్ మాదిరిగా మధురవాడ ప్రాంతం శరవేగంతో అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రణాళిక ప్రకారం మౌలిక సౌకర్యాలు కల్పించకపోతే మురికివాడలు తయారవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యపై స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపించిన సంపత్ కుమార్ లాంటి డైనమిక్ అధికారులు విశాఖకు అవసరమన్నారు. తెదేపా వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు పంచకర్ల సందీప్, జీవన్ కుమార్, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, గరే గుర్నాథ్, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సారా వ్యాపారాన్ని సహించేది లేదు : ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కొత్త సంవత్సరంలో అధికారులను పరుగులు పెట్టించారు. నగరంలోని గంజాయి, సారా, బ్లేడ్ బ్యాచ్ నివారణకు శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగానే గత కొన్ని నెలలుగా మీ భద్రత మా బాధ్యత అంటూ ఇప్పటి వరకూ నగరంలోని వివిధ ప్రాంతాలు, విద్యా సంస్థల్లో సుమారు 18 వరకూ సమావేశాలు పెట్టి గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు, సారా నిర్మూలన పట్ల మహిళల్లో అవగాహన పెంచారు. కాగా స్థానిక 46వ డివిజనకు ఒక అధికారిక కార్యక్రమం నిమిత్తం వెళ్లగా రామదాసుపేటలోని సెల్ టవర్ వద్ద కొందరు సారా సేవిస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులతో ఆ ప్రాంతానికి వెళ్ళారు.

ఆయనతో పాటు ప్రొటోకాల్ నిమిత్తం వచ్చిన ఇద్దరు పోలీసుల్ని చూసిన సారా సేవిస్తున్న సుమారు ఐదుగురు అక్కడి నుంచి పరార్ అయ్యేందుకు ప్రయత్నించగా పోలీసులు, స్థానిక నాయకులు వారిని పట్టుకున్నారు. స్థానికంగా సారా విక్రయిస్తున్న మహిళను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మందలించారు. ఒక పక్క నుంచి తాము నగరంలో సారా, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ల నిర్మూలనకు నిరంతరం పాటుపడుతుంటే మీరేమో యథేచ్ఛగా సారా విక్రయిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అక్కడి నుంచే ఎక్సైజ్ సీఐ, ఇతర ఎక్సైజ్, పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు విషయమై గతంలోనే తాము ఎస్పీ వారికి ఫిర్యాదు చేసినా చర్యలు ఏవి అని, అందుకే తాము ప్రత్యక్షంగా రంగంలోకి దిగామన్నారు. మీ ఉద్యోగం కూడా మేము చేయాల్సి వస్తోందని, సారా విక్రేతలు, సారా సేవించే వారిని తామే పట్టుకుని అప్పగించాల్సిన దుస్థితి వచ్చిందంటూ చురకలు అంటించారు. ఇలా అయితే ఇబ్బందులు తప్పవంటూ హెచ్చరించారు. కాగా ఆ ప్రాంతంలో వేలాదిగా విచ్చల విడిగా సేవించిన ఉన్న సారా ప్యాకెట్ల కవర్లను చూసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ స్థాయిలో ఈ ప్రాంతంలో సారా వ్యాపారం జరుగుతోందని, సంబంధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా సారా సేవిస్తున్న, విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

## గోవాలో గూడెం యువకుడి దారుణ హత్య



తాడేపల్లిగూడెం (చైతన్యరథం): గోవాలో తాడేపల్లిగూడెం యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. నూతన సంవత్సర వేడుకలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 8 మంది మిత్రుల బృందం గోవా వెళ్లింది. హోటల్లో ఫుడ్ ఆర్డర్ తీసుకునే విషయంలో తలెత్తిన వివాదంతో ఘర్షణ జరిగినట్టు స్థానికంగా వార్తలు వచ్చాయి. రాత్రి 1గంట సమయంలో అదనపు ఫుడ్ ఆర్డర్లు తీసుకోవడానికి రెస్టారెంట్ నిర్వాహకులు నిరాకరించడంతో వాగ్వాదం మొదలైనట్టు తెలుస్తోంది. ఇదే విషయంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగినట్టు చెబుతున్నారు.

తాడేపల్లిగూడెం ప్రాంతానికి చెందిన 8మంది స్నేహితులు డిసెంబర్ 29న ఆదివారం రాత్రి గోవాలోని ఓ రెస్టారెంట్ లో దిగారు.. కలంగుటే బీచ్‌లోని మెరీనా షాక్ దగ్గర 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో వీరికి.. హోటల్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మాటా మాటా పెరగడంతో హోటల్ సిబ్బంది తేజపై కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. హోటల్ సిబ్బంది దాడిలో తీవ్రగాయాలతో తేజ మృతి చెందినట్టు నార్త్ గోవా ఎస్పీ అక్షత్ కౌశల్ తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు నేపాల్ కు చెందిన హోటల్ యజమాని అగ్నెల్ సిల్వేరా అతని కుమారుడు షుబర్ట్ సిల్వేరియా, పనిచేసే సిబ్బంది అనిల్ బిస్తా, సమల్ సునార్లను అరెస్టు చేశారు. ఇదలా ఉంటే.. రెస్టారెంట్‌లో కొందరు యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని, అదే విషయంలో గొడవ జరిగిందంటున్నారు మృతుడి బంధువులు.. రెస్టారెంట్ ఓనర్ కొడుకు అసభ్యకరంగా ప్రవర్తించడంతోనే గొడవ జరిగిందని.. కర్రలతో దాడి చేశారని పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై బాధితుల సమాచారంతో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు.. దీంతో అధికారులు గోవా ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు.. దీంతో అక్కడి పోలీసులు రవితేజ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.. అనంతరం ప్రత్యేక విమానంలో తాడేపల్లిగూడెంకి తరలించారు. అనంతరం స్వస్థలంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి.

## విశాఖ జైలులో మొబైల్ డంప్ కేసులో కీలక పరిణామం

**●నింధితుల్ని గుర్తించే పనిలో పోలీసులు... సిమ్‌లు ఎక్కడ దాచారన్న విషయంపై ఆరా**




విశాఖ (చైతన్యరథం): నగరంలోని సెంట్రల్ జైలు పెన్నా బ్యారక్ సమీపంలోని భూమిలో పాతిపెట్టిన ప్యాకెట్ లభ్యమవడం.. అందులో రెండు మొబైల్స్, పవర్‌బ్యాంక్, డేటా కేబుల్స్ బయటపడడం తీవ్ర కలకలం రేపింది. జైలులో ఫోన్లు దొరకడాన్ని సీరియస్‌గా తీసుకున్నారు పోలీసు ఉన్నతాధికారులు. అయితే.. పెన్నా బ్యారక్‌లో రౌడీషీటర్ హేమంత్‌తోపాటు.. మరికొందరు ఖైదీలు ఉండడంతో అనుమానం వ్యక్తం చేస్తూ.. ఆ దిశగా దర్యాప్తు చేయడంతో గుట్టురట్టు అయింది. రౌడీషీటర్ హేమంత్‌కుమార్, రాజేష్ అనే ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జైలు అధికారుల ఫిర్యాదుతో విశాఖ ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. బీఎన్ఎస్ 23, 111 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. రౌడీషీటర్ హేమంత్‌కుమార్, రాజేష్ అనే ఇద్దర్ని నిందితులుగా చేర్చారు. ఇదిలావుంటే.. మాజీ ఎంపీ ఎంవీవీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ కేసులో రౌడీషీటర్ హేమంత్‌కుమార్ నిందితుడిగా ఉన్నాడు. ప్రస్తుతం ఓ హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్నాడు. మరోవైపు.. మొబైల్స్‌లో సిమ్‌కార్డులు లేకపోవడంతో.. ఆ సిమ్‌లను ఎక్కడ దాచారన్నదానిపై ఆరా తీస్తున్నారు పోలీసులు. ఆ సిమ్స్ బయటపడితే జైలులో దొరికిన మొబైల్స్ నుంచి ఎవరితో మాట్లాడారనేది తేలనుంది.

## గిరిజనుల అభివృద్ధికి అధికారులు సహకరించాలి



బుట్టాయిగూడెం (చైతన్యరథం): మన్యం ప్రాంతాల్లోని గిరిజన యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని ట్రైకార్ రాష్ట్ర చైర్మన్ బొరగం శ్రీనివాసులు కోరారు. ఏలూరు జిల్లా కేఆర్‌పురం ఐటీడీఏలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలిసి శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న గిరిజనాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. సోలార్, డ్రోన్ల వినియోగం పట్ల గిరిజన రైతులను ప్రోత్సహించాలన్నారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐటీడీఏలను నిర్వీర్యం చేసిందన్నారు. గిరిజనుల అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు. జేసీ ధాత్రిరెడ్డి, ఏపీవో నాయుడు, ట్రైకార్ డైరెక్టర్ జి. వంకృష్ణారావు, జీసీసీ డైరెక్టర్ కన్నపరాజు, ఈఈ లత, వ్యవసాయ సహాయ సంచాలకుడు బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



తూర్పు గోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడిని గురువారం అమరావతి సచివాలయంలో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొద్దు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్‌లాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నీటి ప్రాజెక్టులను తర్వగా పూర్తి చేయాలని మంత్రిని కోరారు.

## రాష్ట్రాభివృద్ధికి కలిసి పనిచేద్దాం : కందుల



నిడదవోలు (చైతన్యరథం): కొత్త సంవత్సరంలో రాష్ట్ర అభివృద్ధికోసం కలిసి కట్టుగా పనిచేసి సరికొత్త ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకుందామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, త్వరలోనే రాష్ట్రంలోని ప్రజలంతా సంక్షేమ అభివృద్ధి ఫలాలను చూస్తారన్నారు. మంత్రి దుర్గేష్‌ను వేద పండితు లు వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్‌చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు కారింకి నాగేశ్వరరావు, చిలకల శారదాదేవి, ఎండీ షాకీరాబేగం, జనసేన నాయకులు మద్దిపాటి ఫణీంద్ర, రంగా రమేష్‌లు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## ద్విచక్ర వాహనదారుకు హెల్మెట్ తప్పనిసరి

కొత్తపేట (చైతన్యరథం): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకాన్ని అలవాటుగా చేసుకోవాలని కొత్తపేట డీఎస్పీ వై.గోవిందరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్లు ధరించే అలవాటును తన సిబ్బంది నుంచే ముందుగా చేపట్టాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించక రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బైక్‌పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో రావులపాలెం సీఐ శేఖర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## పార్టీలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్న సాంబులు

**● సీనియర్ కార్యకర్తకు నివాళులర్పించిన ఎమ్మెల్యే తంగిరాల**



నందిగామ (చైతన్యరథం): చందర్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా, నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కొత్త వెంకట సాంబశివరావు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివని ఏపీ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. గురువారం చందర్లపాడు మండలం వెలదికొత్తపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబాలపల్లి రమాదేవి స్థానిక నేతలతో కలసి పాల్గొన్నారు. తొలుత సాంబులు విగ్రహావిష్కరణ చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... సాంబశివరావు తెలుగుదేశంపార్టీలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్నారన్నారు. దేవినేని రమణ, ప్రభాకరరావుతో పనిచేసి మండలంలో ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కార దిశగా ఆయన చూపిన చొరవ మరువలేనిదన్నారు. సాంబశివరావుని చూస్తే కుటుంబ సభ్యునిలా ఉండేదని, కొత్తగా ఎమ్మెల్యే అయిన సందర్భంగా ఏ సబ్జెక్టుపై ఏవిధమైన అవగాహన ఉండాలో ఏలా మాట్లాడాలో ప్రజల సమస్యలపై ఏవిధమైన దృష్టి పెట్టాలో చెప్పేవారని, అదేవిధంగా వెలదికొత్తపాలెంలో ప్రజల సమస్యలను పదేపదే తనదృష్టికి తీసుకొచ్చి పరిష్కారదిశగా అడుగులు వేయించారన్నారు. ఇళ్లస్థలాల సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి లబ్ధిదారులకు మేలు చేసారన్నారు. దేవినేని రమణతో పనిచేసి ఎత్తిపోతల పథకాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చి వాటి ఫలాలను రైతులకు అందించేందుకు చేసిన కృషి ఎప్పటికి మరువలేమన్నారు. కొద్ది రోజుల క్రితం దేవినేని ఉమా... సాంబులుని పరామర్శించినప్పుడు ఆరోగ్యం కుదటపడి మళ్లీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని ఆశించినా ఫలితం లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన లేని లోటు తీర్చలేదని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని సౌమ్య వ్యాఖ్యానించారు.

## క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**●జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు గెలుచుకున్న.. ఫిట్ జోన్ లిఫ్టర్లను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): క్రీడారంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు అనేక చర్యలు తీసుకుంటున్నారని, ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్సహించే మంచి ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా అత్యుత్తమ క్రీడా పాలసీని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఇటీవల మైలవరంలో జరిగిన కృష్ణా జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు గెలుచుకున్న లిఫ్టర్లను గురువారం ఉదయం ఏలూరు రోడ్డులోని ఫిట్ జోన్ జిమ్ ఆవరణలో ఎమ్మెల్యే వేనిగండ్ల రాము అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పవర్ లిఫ్టింగ్ చేస్తూ.. క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మాస్టర్స్, సబ్ జూనియర్స్, జూనియర్స్, విభాగాల్లో వివిధ కేటగిరీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న ఫీట్ జోన్ జిమ్ లిఫ్టర్లు 6బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు, రెండు కాంస్య పతకాలు గెలుచుకున్నట్లు కోచ్ మహమ్మద్ సైదా తెలియజేశారు. తమను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే రాముకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో గత ఐదేళ్లుగా క్రీడా రంగం నిర్వీర్యం అయ్యిందని, వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ దుస్థితి కలిగిందన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించి, క్రీడాంధ్రప్రదేశ్‌గా రూపొందించే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చినట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అందించేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామన్నారు.

## నాయకత్వం ప్రేరణగా, పార్టీ సిద్ధాంతాలకు మద్దతుగా శాశ్వత సభ్యత్వాలు



వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకుని లక్ష రూపాయలు చెల్లించిన నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ నిబద్ధత, నాయకత్వం పార్టీకి శక్తి మరియు ప్రేరణగా నిలుస్తోంది. పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రజా సంక్షేమం కోసం మీరు చూపిస్తున్న మద్దతు అనునిత్యం ఆదర్శప్రాయంగా ఉంటుంది. మీ భాగస్వామ్యంతో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఎదుగుతుందని విశ్వసిస్తున్నాను అని జీవి అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన నాయకులుగా జడ్డా సుబ్బులు రామయ్య, కట్టమూరి శ్రీనివాసరావు, కాసరగడ్డ గోవిందరాజులు, జాగర్లమూడి శ్రీనివాసరావు, కొండపల్లి బ్రహ్మయ్య, యాగంటి వెంకట్రావును ప్రత్యేకంగా ప్రశంసించారు. వీరు రూ. లక్ష చొప్పున చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పొందినందుకు గర్వపడుతున్నాను అని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్ ఇచ్చిన పిలుపుకు స్పందించి, వినుకొండ నియోజకవర్గంలో గురువారానికి 34 శాశ్వత సభ్యత్వాలు నమోదు కావడం అత్యంత సంతోషకరమన్నారు. ఇంత భారీ సంఖ్యలో సభ్యత్వాల నమోదు తెలుగుదేశంపార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. ఇది సాధ్యమవడంలో అధిష్టానం అండతో పాటు, స్థానికంగా నాయకులు, కార్యకర్తల కృషి, పార్టీ పట్ల వారి అంకితభావం కీలక పాత్ర పోషించిందని జీవి ఆంజనేయులు గారు పేర్కొన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ తెలుగుదేశం మాత్రమేనని, దేశంలో కార్యకర్తలకు బీమా అందిస్తున్న పార్టీ కూడా తెలుగుదేశం అని గర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ముందుకు సాగడంలో ఈ శాశ్వత సభ్యత్వాలు కీలక మైలురాయి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎనికేపాడులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ రాబోతుంది

**● గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద హైటెక్స్ లాంటి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించా**

**● వెల్లడించిన టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): కోల్ ఇండియా ఛైర్మెన్ పోలవరపు ప్రసాద్ సహకారంతో, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం ఆధ్వర్యంలో జీవి రామారావు సారథ్యంలో 27 స్పీడ్ కమర్షియల్ కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. లబ్దిదారులకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక్కో హైస్పీడ్ కమర్షియల్ కుట్టుమిషన్ దాదాపుగా 35 వేల విలువ చేస్తుందని, దాదాపు తొమ్మిదిన్నర లక్షల విలువగల 27 కుట్టుమిషన్లను సిఎస్ఆర్ నిధుల నుంచి ఇచ్చినందుకు పోలవరపు ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు దశాబ్దాల క్రితం కోల్ ఇండియాకు ఛైర్మెన్‌గా ఒక తెలుగు వారు ఉన్నారని, ఇప్పుడు ఉమళ్ళీ పోలవరపు ప్రసాద్ ఛైర్మెన్‌గా కొనసాగడం అభినందనీయమన్నారు. ఆయన హయాంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎనికేపాడులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో హైటెక్స్ లాంటి కన్వెన్షన్ సెంటర్, రూమ్స్ కట్టించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దీని ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లానని తెలిపారు. ఎనికేపాడులోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఉన్న ఇరిగేషన్ స్థలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు నిధులు కేటాయించాలని సీఈఓ శివశంకర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలోనే మంచి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎనికేపాడులో రాబోతోందన్నారు. ఎనికేపాడులోని ఎకరన్నర స్థలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణం త్వరలోనే చేయనున్నట్లు వెల్లడించారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా ఉన్న 15 ఎకరాల స్థలంలో హైటెక్స్ లాంటి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ సీఈఓ శివశంకరరావు, ప్రోగ్రాం చైర్మన్ రావూరిసుబ్బారావు, రోటరీ క్లబ్ నిర్వాహకులు టిఎస్ఆర్‌కే ప్రసాద్, జీవి రవిబాబు, విజయ భూషణ్‌కుమార్, గన్నె వెంకట్రావు, గన్నె సీతారామారావు, సురేష్ బాబు, విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు గోడ్డల్ల చిన్న రామారావు, నాయకులు గూడవల్లి నరసింహారావు, కొల్లా ఆనంద్ దాసరి మహేష్, దాసరి సాయి, రామారావు, గుజ్జర్లపూడి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఎల్‌ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు



మైలవరం (చైతన్యరథం) : నియోజకవర్గంలో 56 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.34.92 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. మరో 5 గురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) కింద రూ.9.30 లక్షలు మంజూరయ్యాయి. మైలవరంలోని శాసనసభ్యుని కార్యాలయం, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ సాయాన్ని చెక్కులు, ఎల్.ఓ.సిల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. వీటితోపాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి కోలుకున్న విధానం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అందరూ బాగానే ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న సాయంతో తమకు మరింత భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సారథ్యంలో సీఎం సహాయనిధి నుంచి అనతికాలంలోనే సాయం మంజూరు అవుతుందన్నారు. అనారోగ్యానికి గురి ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు.

జోన్-4

ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు

చైతన్యరథం

# రామాయపట్నంలో బీపీసీఎల్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

◆దాదాపు 6 వేల ఎకరాలు అందించేందుకు అంగీకారం

◆ కేబినెట్ నిర్ణయంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం

◆సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా రామాయపట్నం సమీపంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటులో మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే రామాయపట్నం కేంద్రంగా కంపెనీ ఏర్పాటు చేసేందుకు బీపీసీఎల్ యాజమాన్యం అంగీకరించగా.. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ దీనిపై సుదీర్ఘంగా చర్చించింది. నెల్లూరు జిల్లా రామాయపట్నంలో 6 వేల ఎకరాల్లో 96 వేల కోట్లతో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీపీసీఎల్ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. తాను ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు



జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక చొరవ..**

బీపీసీఎల్ కంపెనీ జిల్లాలోని రామాయపట్నంలో ఏర్పాటు అయ్యేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిశారు. అలాగే రామాయపట్నం వద్ద కంపెనీ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించడంలో సక్సెస్ అయ్యారు. సీఎం చంద్రబాబుని కలిశారు. అలాగే బీపీసీఎల్ ప్రతినిధులతో ఢిల్లీలో చర్చించారు. ఇటు సీఎం చంద్రబాబు ఆశీసులు, అటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో నెల్లూరు జిల్లాకు బీపీసీఎల్ ప్లాంట్‌ను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సాధించారు. జిల్లా అభివృద్ధికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన ఎంపీ వేమిరెడ్డి జిల్లాకు కావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలకు ఆయన పరిష్కారం చూపారు. జిల్లా వైద్య కళాశాలలో పీజీ సీట్లు సాధించడం మొదలు.. ఈఎస్ఐసీ హాస్పిటల్‌కు స్థల పరిశీలన, బిట్రగుంట రైల్వే, పాటూరు చేనేత క్లస్టర్‌కు నిధుల మంజూరు చేయించడం, మిథానిపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవడం వంటి వివిధ కార్యక్రమాలతో ఆయన.. జిల్లా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. ప్రస్తుతం రామాయపట్నం కేంద్రంగా 96 వేల కోట్లతో బీపీసీఎల్ ఏర్పాటుతో పారిశ్రామికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల పరంగా సమూల మార్పులు రానున్నాయి. బీపీసీఎల్‌తో దాదాపు 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో ప్రత్యక్ష్యంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించనుంది. జిల్లా సమగ్రాభివృద్ధిలో బీపీసీఎల్ ప్లాంట్ ఒక మైలు రాయిగా నిలిచిపోనుందని ఎంపీ వేమిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



## యుతత క్రీడల పట్ల మక్కువ చూపాలి

◆సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట (చైతన్యరథం): యువత క్రీడల పట్ల మక్కువ చూపాలని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని పొగొట్టం నందు, టర్ఫ్ క్రికెట్ , ఫుట్‌బాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడరు. ఆరోగ్యం దృష్ట్యా ఇటువంటి స్టేడియాలు రావడం శుభపరిణామం అని, యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మాజీ ఎఎంసీ చైర్మన్ శిరసనంబెటి విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, మైలారి రాజశేఖర్, సూళ్లూరుపేట జనసేన నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, నానబాల సుబ్బారావు, అవధానం సుధీర్, మొండెం బాబు, ఈశ్వర్ రాజు, ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, సత్యంరాజు, ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

సర్వేపల్లి (చైతన్యరథం): అల్లీపురం గిరిజన కాలనీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మనుమడు సోమిరెడ్డి రణదేవ్ రెడ్డి, మనుమరాలు అమైరా గురువారం పీకేజీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సోమిరెడ్డికి పెద్దసంఖ్యలో దుప్పట్లు, నోటుపుస్తకాలు తదితర సామగ్రిని అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందచేశారు. వీటిని సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజన కాలనీల్లోనూ పంపిణీకి సన్నాహాలు చేస్తున్నారు.

## పేదల పాలిట ఆపద్బాంధవుడు చంద్రబాబు

◆ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశంస

◆ సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

◆త్వరలో గృహాల నిర్మాణానికి భూమిపూజ

కందుకూరు (చైతన్యరథం): రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేషంగా కృషి చేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశంసించారు. కందుకూరు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం 15 మంది బాధితులకు పంపిణీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రామాయపట్నం పోర్ట్ భూ నిర్వాసిత గ్రామాలైన కర్లపాలెం, సాలిపేట గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద నూతన గృహ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు సంక్రాంతి పండుగ తరువాత రాష్ట్ర మంత్రి చేతులమీదుగా భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయంలో పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ పేదల వైద్యానికి అయ్యే ఖర్చులు అత్యధిక భాగాన్ని అందజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించటమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులను సీఎంఆర్ఎఫ్ ద్వారా తిరిగి వారికి అందజేస్తున్నారని తెలిపారు. ఇంకా కొంతమందికి తక్షణ వైద్యం చేయించుకోవడానికి నిధులు లేని వారికి ఎల్ఓసి ద్వారా నిధులు సమకూరుస్తున్నామని తెలియజేశారు. వైద్య ఖర్చులకు అయ్యే వ్యయం పేదలకు భారం కాకూడదని కూటమి ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. 15 మంది లబ్ధిదారులకు



మొత్తం 13,38,533/- రూపాయలను అందజేశామన్నారు. కందుకూరు నియోజకవర్గ పేదల ఆరోగ్య విషయంలో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసిన చంద్రబాబునాయుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మా ఆరోగ్య విషయంలో ఇంత మొత్తంలో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయుటకు కృషిచేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులను పూర్తిచేసి ఆయకట్టు రైతులకు కాలువ ద్వారా నీరు ఇవ్వటం జరిగిందని తెలిపారు.. చివరి ఆయకట్టు వరకు నీరు అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేసిందని ఎమ్మెల్యే తెలియజేశారు.. ఈ సందర్భంగా గేటు మరమ్మత్తులను పూర్తిచేసిన మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కంపెనీ నిపుణుల బృందానికి రాళ్లపాడు ఆయకట్టు రైతుల తరపున ధన్యవాదములు తెలిపారు..

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, సవిడిపోయిన వెంకటకృష్ణ పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలి

◆నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపు

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు, వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభను ఈనెల 5వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహిస్తున్నామని దీనిని విజయవంతం చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభకు సంబంధించి టిడిపి ముఖ్య నేతలు, డివిజన్ ఇన్చార్జిలు, అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బెజవాడ గోపాల్ రెడ్డి విగ్రహం దగ్గర నుంచి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి డివిజన్ నుంచి టిడిపి నేతలు, కార్యకర్తలు అందరూ అబ్దుల్ అజీజ్ సన్మాన సభలో పాల్గొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో





తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు, జన్నీ రమణయ్య పలువురు క్లస్టర్ ఇంచార్జిలు , పలువురు కార్పొరేటర్లు , టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్త కావాలి

## ◆కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ఆకాంక్ష

కడప చైతన్యరథం: స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖ మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల అభివృద్ధి పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వచ్చిన కేంద్ర మంత్రి గురువారంజమ్మలమడుగు మండలం మోరగుడి ఎస్.ఆర్.ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ .దేశంలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందని.ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధనకు కృషి చేస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీఒక్కరూ ఏదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే జిల్లా యంత్రాంగం ఎంతొ కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు. ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి వారిని ఈ కామర్స్ బిజినెస్‌లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణ కూడా ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఆ విధంగా జిల్లా నుండి అత్యంత నాణ్యతా ప్రమాణాలను. కలిగిన వందలాది రకాల ఉత్పత్తులను రూపొందిస్తున్నామన్నారు .ప్రతి గ్రామీణ మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్‌గా ప్రోత్సహిస్తున్నామన్నారు. అపుడే గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత రెండూ ఫలిస్తాయన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రియల్,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇప్పటికే.జమ్మలమడుగు నియోజక వర్గంలో ఎన్నో మహిళా సంఘాలు వివిధ రకాలుగా స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు.



ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనలో జమ్మలమడుగు మండలం వంద శాతం పురోగతిని సాధిస్తుందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించడంలో జమ్మలమడుగు ముందంజలో వుందన్నారు. ఆకాంక్ష బ్లాకులో భాగంగా జమ్మలమడుగు మండలంలోని మోరగుడి పొదుపు సంఘాలు ముందపుగులో ఉన్నాయన్నారు.జమ్మలమడుగు నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక పారిశ్రామిక,ఉపాధికి ఊతమిచ్చే వనరుగా అభివృద్ధి చెందుతోందన్నారు.అందుకు తగ్గట్లుగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. అనంతరం మోరగుడి ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ కిచెన్ నిర్మాణం కోసం శిలాఫలకాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముందుగా కేంద్రమంత్రి మహిళా సంఘాల సభ్యులు వారు నిర్వహిస్తున్న స్వయం ఉపాధి యూనిట్ల స్టాళ్లను పరిశీలించి.మహిళలతో మాట్లాడారు. అనంతరం పలువురు మహిళలు వారి మనోగతాన్ని వెళ్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో పీఎస్ పంకజ్ దీక్షిత్,పీఐబీ డైరెక్టర్ నంద కిషోర్ రెడ్డి,ఆర్డీవో సాయిశ్రీ, డీఆర్డీఏ, డ్వామా పిడీలు ఆనంద్ నాయక్, అదిశేషారెడ్డి లతో పాటు మహిళా సంఘాల సభ్యులు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలపై మంత్రి ఆరా

చింతకొమ్మదిన్నె (చైతన్యరథం): పేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ విశేషంగా కృషి చేస్తున్నారని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖ మంత్రి జితేంద్ర సింగ్ రాణా తెలిపారు. మంత్రి గురువారం కడప జిల్లాలో పర్యటించారు. చింతకొమ్మదిన్నె మండలం ఆకాంక్షాత్మక అభివృద్ధి మండలంగా ఎంపిక కావడంతో బుగ్గలపల్లె పంచాయతీ నాగిరెడ్డిపల్లె గ్రామంలోని ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. కేంద్ర మంత్రి వెంట కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి,



జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ పాల్గొన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను, మందుల స్టాక్, ఓపి నమోదు సంఖ్య తదితర వివరాలను ఆరోగ్యశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుగ్గలపల్లి ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి గర్భవతులకు, బాలింతలకు, పసిపిల్లల పోషణపై ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల లబ్ధి గురించి పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సహజ పద్ధతిలో తయారుచేసిన ఘనజీవామృతం, ప్రకృతి వ్యవసాయ సాగుతో పద్ధతిలో పండిస్తున్న ముల్లంగి పంటను పరిశీలించారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అరటి టిష్యూ కల్చర్ అరటి, చామంతి తోటలలో కలియ తిరిగారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "నమో డ్రోన్ దీదీ" పథకం లబ్ధిదారులతో ప్రకృతి వ్యవసాయం, డ్రోన్ సాంకేతికతను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారులు డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్, డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, జిల్లా గణాంక అధికారి రమేష్‌రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్, డిప్యూటీ డెమో రమణమ్మ, కుమారి మాణిక్యమ్మ, మండల తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో కుళాయి బాబు, స్థానిక వైద్యాధికారులు రాఘవేంద్ర, సునీత, మండల టిడిపి నాయకులు టివి కృష్ణారెడ్డి, టీడీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి నజీర్, వై భాస్కర్ రెడ్డి, వీర కుమార్ రెడ్డి, గంధం మోహన్ బాబు, గోసుల సుబ్బారెడ్డి, గోసుల రాజగోపాల్ రెడ్డి, గుత్తి రెడ్డి సుబ్బిరెడ్డి, పెట్రోల్ బంకు రవి, కమలాపురం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ గుత్తి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత

## ◆చాలా ఏళ్లుగా అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు మోక్షం

## ◆రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టీకరణ



### ◆కొబ్బరి తోటను పరిశీలించిన ఎమ్మెల్యే

రాప్తాడు (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చాలా ఏళ్లు అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మోక్షం వచ్చిందని అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ పరిధిలోని ఎగువపల్లి (కొత్తగేరి) గ్రామంలో బస్టాండ్ సెంటర్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రూ.30 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును గురువారం ఆమె పరిశీలించారు. చాలా ఏళ్లుగా ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో పట్టించుకోలేదన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డుకు మోక్షం వచ్చిందన్నారు. 1 కిలోమీటర్ మేర రోడ్డును వేయించామన్నారు. ప్రస్తుతం రోడ్డు పనులు పూర్తికావడంతో రోడ్డు నాణ్యతను ఆమె పరిశీలించారు. అలాగే రామగిరి మండలం నసనకోట పంచాయతీ వెంకటాపురంలో రూ.60 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లను కూడా పరిశీలించారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మరోవైపు కనగానపల్లి మండలం నరసంపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆమె చీనీ, కొబ్బరి పంటలను పరిశీలించారు. దిగుబడి భారీగా రావడంతో ఎమ్మెల్యే సునీత హర్షం వ్యక్తం చేశారు.



# ఇష్టపడి చదివితే బంగారు భవిష్యత్

## ◆విద్యార్థులకు ఎమ్మెల్యే రాజు ఉద్బోధ

మడకశిర (చైతన్యరథం): ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతి కల్పిస్తోందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదవాలని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఉద్బోధించారు . అగళి పంచాయతీలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో గురువారం జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వా మాట్లాడుతూ, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బాధ్యతగా చూసుకోవాలని, మంచిగా చదివేలా ప్రోత్సహంచాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.




# జగన్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైంది

## ◆వైసీపీ నేతలు శ్మశానాలనూ ఆక్రమించేశారు

## ◆మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు విమర్శ

మడకశిర (చైతన్యరథం): జగన్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందని, చివరకు వైసీపీ నేతలు శ్మశానాలనూ ఆక్రమించేశారని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు విమర్శించారు. మడకశిర నియోజకవర్గం రోళ్ళ మండలం గుడ్డుగురికి గ్రామంలో గురువారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మాట్లాడారు. భూ హక్కు కలిగిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, వన్ బి, అడంగల్, భూ సర్వే, సర్వే నంబర్ల మార్పు వంటి సమస్యలను పరిష్కరించాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ అధికారులతో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రైతుల పాసు పుస్తకాలపై జగన్ ఫోటోలను వేసుకొని ప్రజలు భూ హక్కును కోల్పోయే లా నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వంలో అలా కాకుండా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి వ్యవస్థలోనూ ప్రక్షాళన దిశగా ముందుకు సాగుతోందన్నారు. దీర్ఘకాలికంగా రైతులు తమ భూములపై ఉన్న సమస్యలను అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ , రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### వంద కుటుంబాలు టీడీపీలో చేరిక

మడకశిర (చైతన్యరథం): రొళ్ళ మండలం కాకి పంచాయితీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తిమ్మెగౌడ్, ఉప సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ సిద్దప్ప, టీచర్ శివలింగప్ప, పరమేశ్వర ఆధ్వర్యంలో 100 కుటుంబాలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం టీడీపీలో చేరారు. వారికి పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ దాసిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొరబాట్లకు బీఎస్ఎఫ్ ప్రోత్సాహం

## ◆పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు

కోల్‌కతా: బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రాన్ని అస్థిర పరచేందుకు బీఎస్ఎఫ్ దేశంలోని చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నదని ఆరోపించారు. ఇస్లాంపూర్‌లోకి చొరబాటుదారులను బీఎస్ఎఫ్ దళాలు పంపుతున్నాయన్నారు. తద్వారా సితాయి, చోప్రా గుండా వారు రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నారని తెలిపారు. దీనికి సంబంధించి సమాచారం తమ వద్ద ఉందన్నారు. అయితే సరిహద్దు భద్రతను పర్యవేక్షిస్తున్న బీఎస్ఎఫ్ వారిని ఎందుకు నియంత్రించడం లేదని ఆమె ప్రశ్నించారు. అయితే అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని సీఎం మమతా బెనర్జీ హెచ్చరించారు. మరోవైపు ఈ అంశంపై విచారణ జరపాలని బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్‌ను సీఎం మమతా బెనర్జీ కోరారు.

బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపించారు. అలాగే ఓటు బ్యాంకు కోసం బంగ్లాదేశీయులకు సంబంధిత పత్రాలను టీఎంసీ అందజేస్తున్నదని, వారి చొరబాట్లకు సహకరిస్తున్నదని బీజేపీ విమర్శించింది.

కాగా, గురువారం అధికారులతో సమావేశం సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఈ ఆరోపణలపై స్పందించారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు



చేస్తున్నదని విమర్శించారు. 'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది. సరిహద్దులను టీఎంసీ కాపాడటం లేదు. సరిహద్దు మా చేతుల్లో లేదు. కాబట్టి చొరబాట్లను టీఎంసీ అనుమతించిందని ఎవరైనా ఆరోపిస్తే, అది బీఎస్ఎఫ్ బాధ్యత అని నేను ఎత్తి చూపుతా' అని అన్నారు.

మరోవైపు సరిహద్దులో చొరబాట్ల గురించి రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రం వద్ద కూడా సమాచారం ఉందని మమతా బెనర్జీ తెలిపారు. డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు సమాచారం అందిందని చెప్పారు. దీని గురించి కేంద్రానికి ఘాటుగా లేఖ రాస్తానని అన్నారు. అలాగే చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తానని స్పష్టం చేశారు.

### సర్కార్ హత్యపై స్పందించిన సీఎం మమత

ఇక బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ముఖ్య అనుచరుల్లో ఒకరైన డుయల్ సర్కార్‌ను గురువారం ఆగంతకులు కాల్చి చంపారు. మాల్డాలో జిల్లాలో అతడు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యాడు. సర్కార్ హత్యను సీఎం మమతా బెనర్జీ ఖండించారు. ఈ హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే పట్టుకోవాలని ఉన్నతాధికారులను సీఎం మమతా బెనర్జీ ఆదేశించారు.

### సీఎం అరోపణలపై స్పందించిన బీజేపీ

సీఎం మమత ఆరోపణలపై బీజేపీ స్పందించింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే బీఎస్ఎఫ్‌పై ఆరోపణలు గుప్పిస్తున్నారని విమర్శించారు. సీఎం మమతా బెనర్జీతోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీతో బీఎస్ఎఫ్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నదన్నారు. ఎందుకంటే.. మాదక ద్రవ్యాలు, మనుషులు, పశువుల అక్రమ రవాణాను బీఎస్ఎఫ్ దళాలు నియంత్రిస్తున్నాయని తెలిపారు. అయితే ఈ వ్యవహారంలో టీఎంసీ నేతల ప్రమేయం ఉందని బీజేపీ నేత అనిర్బన్ గంగూలీ వెల్లంచారు.

### బంగ్లాదేశ్‌లో పరిస్థితులు..

ఇక బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా లేవని.. ఈ నేపథ్యంలో బీఎస్ఎఫ్‌కు సహకరించాలని ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీకి బీజేపీ నేత గంగూలీ సూచించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇచ్చిందని ఈ సందర్బంగా గుర్తు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు కొంత ఇబ్బందికరంగా మారాయని వివరించారు. అదీకాక.. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిలిపివేయాలని ఇప్పటికే బంగ్లాదేశ్ లోని తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్‌కి భారత్ విజ్ఞప్తి చేసిందని గుర్తు చేశారు.

# మహా కుంభమేళాకు ముందస్తుగానే బెదిరింపులు

## ◆భక్తులే లక్ష్యం..
## ◆అప్రమత్తమైన యూపీ పోలీసులు



ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు ముస్తాబవుతోంది. ఈనెల 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ కుంభమేళాకు అప్పుడే బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం వెయ్యి మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇదిలావుండగా మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.



# కొత్త గవర్నర్ల ప్రమాణ స్వీకారం

## ◆బీహార్, కేరళ గవర్నర్లుగా బాధ్యతలు చేపట్టిన ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్

బీహార్, కేరళ రాష్ట్రాలకు కొత్తగా నియమితులైన గవర్నర్లు గురువారం ప్రమాణ స్వీకారరు. ఇప్పటి వరకూ కేరళ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ తాజాగా బీహార్ గవర్నర్‌గా ప్రమాణం చేశారు. అదేవిధంగా ఇన్ని రోజులూ బీహార్ గవర్నర్‌గా పనిచేసిన రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కేరళ గవర్నర్‌గా ప్రమాణం చేశారు. అనంతరం బాధ్యతలు చేపట్టారు.

దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మిజోరం గవర్నర్‌గా జనరల్ విజయ్‌కుమార్ సింగ్, మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను నియమించింది. ఈ మేరకు గత నెల 24న రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా గవర్నర్లు ప్రమాణస్వీకారం చేశారు.

### 3.4 లక్షల చెట్లు కూల్చేస్తేనే..

# శబరిమలలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు!

తిరువనంతపురం: శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను రూపొందిచింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను తయారుచేశారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని నివేదికలో పేర్కొన్నారు.

ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నాయి. వీటిట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నాయి. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని నివేదికలో వెల్లడించారు.



శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది.

వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చురీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

## ◆విమానాలకు తీవ్ర అంతరాయం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేసింది. గురువారం ఉదయం ఢిల్లీ సహా పొరుగు రాష్ట్రాల్లో దట్టంగా పొగ ఆవరించింది. దీంతో విజిబిలిటీ దాదాపు సున్నాకి పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రమాదకర స్థాయిలో కొనసాగుతున్న వాయు కాలుష్యానికి తోడు పొగమంచు రాజధాని వాసులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం 10 గంటలైనా సూర్యుడు కనిపించని పరిస్థితి. గురువారం ఉదయం ఢిల్లీలో ఉష్ణోగ్రతలు 7.6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. పొగమంచు వల్ల ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. సాధారణంగా రన్‌వే విజిబిలిటీ 200 నుంచి



500 మీటర్ల మధ్య ఉంటుంది. అయితే, సాధారణ దృశ్యమానత ఇవాళ ఉదయం సున్నాకు పడిపోయింది. దీంతో ఢిల్లీకి రాకపోకలు సాగించే దాదాపు 80కిపైగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఫ్లయిట్ రాడార్ 24 ప్రకారం.. కనీసం 80 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఉదయం వరకూ ఐదు విమానాలు రద్దయ్యాయి.

# 6జీ రేసులో చైనా టాప్!

### ◆స్టార్‌లింక్‌ను వెనక్కినెట్టిన డ్రాగన్




శరవేగంగా డేటాను ట్రాన్స్‌మిట్ చేయడంలో చైనా కీలక ముందడుగు సాధించింది. ఆ దేశానికి చెందిన చాంగ్ గువాంగ్ శాటిలైట్ టెక్నాలజీ సెకనుకు 100 గిగాబిట్స్ డేటాను ట్రాన్స్‌మిట్ చేసేలా అత్యాధునిక హైరిజల్యూషన్ స్పేస్ టు గ్రౌండ్ లేజర్ ట్రాన్స్‌మిషన్ టెక్నాలజీని అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగంలో భాగంగా జిలిన్-1 ఉపగ్రహం నుంచి ట్రక్కె అమర్చిన గ్రౌండ్ స్టేషన్‌కు ఈ డేటాను పంపించింది. ఇది గత రికార్డు కంటే దాదాపు 10 రెట్ల వేగంతో ప్రయాణించింది.

ఆ సంస్థ లేజర్ గ్రౌండ్ కమ్యూనికేషన్స్ అధిపతి వాంగ్ హాంగ్‌గ్ మాట్లాడుతూ స్టార్‌లింక్ 6జీ టెక్నాలజీని అభివృద్ధి చేస్తోందన్నది అధికారికం కాదని తెలిపారు. తమ టెక్నాలజీ మస్క్‌కు చెందిన కంపెనీని ఈ విషయంలో కనుమరుగు చేసిందన్నారు. "మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ లేజర్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను ఆవిష్కరించింది. కానీ, దానిని శాటిలైట్ టు గ్రౌండ్ కమ్యూనికేషన్‌కు ఇప్పటి వరకు వాడలేదు. వారి వద్ద ఈ టెక్నాలజీ ఉండొచ్చు. కానీ, మేము ఇప్పటికే భారీ స్థాయిలో వినియోగించడం మొదలుపెట్టాం" అని వెల్లడించారు. ఈ కంపెనీ జిలిన్-1 శ్రేణిలోని ఉపగ్రహాలను 2027 నాటికి పూర్తి కక్ష్యలోకి చేర్చనుంది.

100 జీబీపీఎస్ డేటా 10 పూర్తిస్థాయిలో సినిమాల సైజులో ఉంటుంది. దీనిని చైనా సంస్థ ఒక్క సెకన్లో ట్రాన్స్ మిట్ చేయగలిగింది. గతంలో అమెరికాకు చెందిన మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నాసాకు చెందిన టెరాబైట్ ఇన్ఫ్రారెడ్ డెలివరీ సిస్టమ్స్ సంస్థ కూడా 100 జీబీపీఎస్ ట్రాన్స్‌మిట్ చేసింది.

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 5జీ కమ్యూనికేషన్స్ వాడుకలో ఉంది. దీనికి ఆధునిక వెర్షన్ 6జీగా చెప్పొచ్చు. దీనిని అత్యధిక ఫ్రీక్వెన్సీ బ్యాండ్స్ వద్ద వినియోగిస్తారు. తాజాగా చైనా 5జీ ఆధారిత అత్యాధునిక మొబైల్ స్టేషన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించింది. ఇది యుద్ధ వాతావరణంలో కూడా మూడు కిలోమీటర్ల వ్యాసార్థంలో 10 వేల మందికి అత్యంత సురక్షితంగా.. వేగవంతంగా డేటాను పంపిస్తుంది. దీనిని చైనా మొబైల్ కమ్యూనికేషన్స్ గ్రూప్, ది పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి.



# బైడెన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారు: ఎలన్ మస్క్

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దేశ ద్రోహానికి పాల్పడినట్లు బిలియనీర్ ఎలన్ మస్క్ ఆరోపించారు. అక్రమ వలసదారులు దేశంలోకి చొరబడేలా చేశారన్నారు. అమెరికా, మెక్సికో సరిహద్దు గోడ నిర్మాణం కోసం తెచ్చిన సామగ్రిని అమ్మేసుకున్నట్లు బైడెన్‌పై మస్క్ విమర్శలు చేశారు. అమెరికా సరిహద్దుల్ని భద్రపరచడంలో బైడెన్ విఫలమైనట్లు దేశభక్తుడిగా ఎన్నికైన ట్రంప్, రిపబ్లికన్లు విమర్శిస్తూనే ఉన్నారు. సరిహద్దు గోడ నిర్మాణం కోసం తెచ్చిన సామగ్రిని అమ్ముతున్నట్లు డిసెంబర్‌లో వార్తలు వ్యాపించడంతో.. బైడెన్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరిహద్దుల్ని రక్షించుకోలేకపోవడం దేశద్రోహం అవుతుందని ఓ వ్యక్తి చేసిన ట్వీట్‌కు మస్క్ స్పందించారు. అవును అది నూరు శాతం దేశద్రోహమే అవుతుందని తన ట్విట్టర్ ఖాతాలో మస్క్ పేర్కొన్నారు.



# పాలస్తీనాలో 'అల్ జజీరా'పై నిషేధం

ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఖతార్‌కు చెందిన అల్ జజీరా వార్తా సంస్థపై పాలస్తీనా అధికారులు నిషేధం విధించారు. తమ భూభాగంలో రెచ్చగొట్టే ప్రసారాలు చేస్తోందనే ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అక్కడి వార్తా సంస్థలు వెల్లడించాయి.

సాంస్కృతిక, అంతర్గత, సమాచార శాఖలతో కూడిన ప్రత్యేక మంత్రివర్గ కమిటీ 'అల్ జజీరా' ప్రసారాలు నిలిపివేయాలని నిర్ణయించుకుంది. తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు ప్రసారం చేయడంతో పాటు పాలస్తీనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నట్లు అధికారులు ఆరోపించారు. అక్కడ అమల్లో ఉన్న చట్టాలు, నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలిపారు. ఈ చర్యల వల్ల ఆ వార్తా సంస్థపై నిషేధం విధిస్తున్నట్లు తెలుస్తోంది. వాటిని సరిదిద్దుకునే వరకు జర్నలిస్టులు, ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి విధులు నిర్వహించకూడదని ఆదేశాలు జారీ చేశారు. రమల్లాలోని తమ కార్యాలయానికి ప్రసార కార్యక్రమాలు నిలిపివేయాలని ఉత్తర్వులు అందాయని ఆ వార్తా సంస్థ ఉద్యోగి ఒకరు తెలిపారు.

### అల్ జజీరాపై నిషేధాన్ని ఖండించిన హమాస్

అల్ జజీరా వార్తా సంస్థను నిషేధిస్తూ పాలస్తీనా అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని హమాస్ మిలిటెంట్ సంస్థ ఖండించింది. 'ప్రజా హక్కులు, స్వేచ్ఛను కాలరాయడానికే పాలస్తీనా అథారిటీ ఇలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకుంది. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారిని కోరుతున్నాం. ఆక్రమణను బహిర్గతం చేయడంతో పాటు మా ప్రజల స్థిరత్వానికి మద్దతిచ్చే మీడియా కవరేజీని కొనసాగించడం చాలా కీలకం' అని మిలిటెంట్ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది.

# విచ్ఛిన్న శక్తులపై పోరాడుతా..

### ◆మద్దతుదారులకు దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సందేశం



దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆయనను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు కోర్టు నుంచి అంగీకారపత్రాన్ని తెచ్చుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో యూన్ తన మద్దతుదారులకు సందేశమిచ్చారు.

జనవరి 6లోపు యూన్ సుక్ యోల్‌ను అరెస్టు చేస్తామని దర్యాప్తు అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఈనేపథ్యంలో యూన్ మద్దతుదారులు సియోల్‌లోని ఆయన నివాసం ఎదుట భారీగా మోహరించారు. వారిని ఉద్దేశిస్తూ యూన్ మాట్లాడారు. తమ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించి దేశాన్ని ప్రమాదంలో పడేసేందుకు పనిచేస్తున్న శక్తులపై చివరివరకు పోరాడతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. మరోవైపు యూన్‌ను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన తరపు న్యాయబృందం హెచ్చరించింది.

యూన్ సుక్ యోల్ మార్షల్ లా ప్రకటించడం పైనా దర్యాప్తు కొనసాగుతోంది. న్యాయవాదులతో పాటు పోలీసు, రక్షణ మంత్రిత్వశాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన జాయింట్ టీమ్ అధ్యక్షుడిని విచారిస్తోంది. కాగా మూడుసార్లు విచారణకు పిలిచినా ఆయన హాజరుకాకపోవడంతో అధికారులు అరెస్ట్ వారెంట్ కోరుతూ కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అంగీకరించింది. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. దక్షిణ కొరియా అధ్యక్షుడు ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రకటనను విరమించుకున్నప్పటికీ.. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈనేపథ్యంలో 'మార్షల్ లా' అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. మార్షల్ లా ఉత్తర్వులు జారీ చేసి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టినందుకు ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్ (జాతీయ అసెంబ్లీ)లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. తీర్మానానికి అనుకూలంగా 204 మంది ఓటేయగా.. 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. దీంతో ఆయన తన అధ్యక్ష అధికారాలను, విధులను ప్రధానమంత్రి హన్ డక్ సూకీకి అప్పగించాల్సి ఉంటుంది. తీర్మానప్రతులను రాజ్యాంగ న్యాయస్థానానికి పార్లమెంటు పంపుతుంది. యూన్‌ను తప్పించాలా, కొనసాగించాలా అన్న అంశాన్ని ఈ కోర్టు 180 రోజుల్లోపు తేలుస్తుంది. కాగా యూన్ సైతం దక్షిణ కొరియా అధ్యక్ష పదవి నుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు ఆయన సీనియర్ సలహాదారులు, కార్యదర్శులు చెబుతున్నారు.

# పాఠ్యపుస్తకాల్లో చరిత్రను మార్చేస్తున్న బంగ్లా సర్కార్!

### ◆ షేక్ హసీనా కుటుంబాన్ని కనుమరుగు చేసే యత్నాల్లో బంగ్లాదేశ్ సర్కార్

మహమ్మద్ యూనస్ నేతృత్వంలో కొత్తగా ఏర్పడిన బంగ్లాదేశ్ సర్కార్ షేక్ హసీనా కుటుంబాన్ని కనుమరుగు చేసే ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ఆ దేశ పాఠ్యపుస్తకాల్లో బంగబంధు ముజిబుర్ రహ్మాన్ ప్రాధాన్యం తగ్గించేలా సవరణలు చేపట్టారు. 1971 బంగ్లా లిబరేషన్ వార్ సందర్భంగా స్వాతంత్ర్య ప్రకటన తొలిసారిగా జియావుర్ రహ్మాన్ చేసినట్లు మార్పులు చేశారు. గతంలో ఈ ప్రకటన షేక్ ముజిబుర్ రెహ్మాన్ చేసినట్లు ఉండేది. అంతేకాదు.. పాఠ్యపుస్తకాల్లో చాలా మార్పులు చేశారని డైలీ స్టార్ పత్రిక పేర్కొంది. వీటిని జనవరి 1 నుంచి ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో పంపిణీ చేయడం మొదలు పెట్టారు.

ఈ పరిణామాలపై నేషనల్ కరికులమ్ టెక్స్ట్ బుక్ బోర్డ్ ప్రొఫెసర్ ఏకేఎం రియాజుల్ హుస్సేన్ స్పందిస్తూ.. కొత్త పుస్తకాలు 2025 కోసం సిద్ధం చేశామని చెప్పారు. 1971 మార్చి 26న జియావుర్ రహ్మాన్ స్వాతంత్ర్య ప్రకటన చేశారని.. మార్చి 27న ఆయనే బంగబంధు ముజిబుర్ రెహ్మాన్ తరపున కూడా ఇలాంటి ప్రకటనే వెలువరించినట్లు



మార్చారన్నారు. ఉచిత టెక్స్ట్ బుక్స్‌లో ఈ విషయాన్ని పొందుపర్చినట్లు చెప్పారు. పరిశోధకుడు రఖల్ రహా దీనికి సంబంధించిన సమాచారాన్ని సమకూర్చారన్నారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో ముజిబుర్ రహ్మాన్ గురించి అతిశయోక్తులు, బలవంతంగా రుద్దిన చరిత్ర ఉందని పేర్కొన్నారు. "పాక్ ఆర్మీ వద్ద బందీగా ఉన్న సమయంలో షేక్ ముజిబుర్ రెహ్మాన్ వైర్లెస్ సెట్ ద్వారా స్వాతంత్ర్య ప్రకటన చేసినట్లు పేర్కొనడంలో వాస్తవాలు లేవు. అందుకే దానిని మార్చాము" అని వెల్లడించారు. అంతేకాదు.. జాతిపితగా కూడా ముజిబుర్ రహ్మాన్ పేరును తొలగించారు.

గతంలో 1 నుంచి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో పాలక ప్రభుత్వాన్నిబట్టి స్వాతంత్ర్య ప్రకటన అంశంలో మార్పులు చోటుచేసుకొన్నాయి. అవామీ లీగ్ మద్దతుదారులు మాత్రం ముజిబుర్ రహ్మాన్ నాటి మేజర్ జియావుర్ రహ్మాన్‌తో కలిసి ఈ ప్రకటన చేసినట్లు బలంగా నమ్ముతారు. ముజిబ్ ఆదేశాల మేరకు జియావుర్ ప్రకటన చదివినట్లు చెబుతారు. కానీ, బీఎన్పీ పార్టీ మాత్రం జియావుర్ స్వయంగా ఈ ప్రకటన చేసినట్లు చెబుతోంది.

# మను బాకర్, గుకేశ్ సహా నలుగురికి ఖేల్‌రత్న..

## - 32మందికి అర్జున పురస్కారాలు




భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేలరత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్ ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందికి అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.

**ఖేల్ రత్నాల ఘనత**

భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్ రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్ కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ 164 విభాగంలో బంగారు పతకం సాధించాడు.

**అర్జున అవార్డులు వీరికే..**

- జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్)
- అన్ను రాణి (అథ్లెటిక్స్)
- నీతు (బాక్సింగ్)
- స్వీటీ బురా (బాక్సింగ్)
- వంతిక అగర్వాల్ (చెస్)
- సలీమా (హాకీ)
- అభిషేక్ (హాకీ)
- సంజయ్ (హాకీ)
- జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ)
- సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)
- స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్)
- సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్)
- అభయ్ సింగ్ (స్క్వాష్)
- సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్)
- అమన్ (రెజ్లింగ్)
- రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్)
- ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్)
- జీవాంజి దీప్తి ((పారా అథ్లెటిక్స్)
- అజీత్‌సింగ్ ((పారా అథ్లెటిక్స్)
- సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్)
- ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్)
- హెచ్. హోకాటో సీమ (పారా అథ్లెటిక్స్)
- సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్)
- నవీప్ (పారా అథ్లెటిక్స్)
- నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్)
- తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్)




- నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)
- మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్)
- కపిల్ పర్మార్ (పారా జుడో)
- మోనా అగర్వాల్ (పారా షూటింగ్)
- రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్)

**అర్జున అవార్డ్స్ (లైఫ్ టైమ్)**

- సుచా సింగ్ (అథ్లెటిక్స్)
- మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్)

**ద్రోణాచార్య అవార్డులు (కోచ్లు)**

- సుభాష్ రాణా (పారా షూటింగ్)
- దీపాలీ దేశ్పాండే (షూటింగ్)
- సందీప్ సంగ్వాన్ (హాకీ)

**లైఫ్‌ఎం కేటగిరీలో..**

- మురళీధరన్ (బ్యాడ్మింటన్)
- అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్)

## మిచెల్ మార్ష్ ప్లేస్‌లో ఆరున్నర అడుగుల ఆల్‌రౌండర్ - ఎవరీ వెబ్‌స్టర్?



బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరగనున్న ఐదో టెస్టు కోసం ఆస్ట్రేలియా తాజాగా తమ తుది జట్టును ప్రకటించింది. గాయం కారణంగా ఇబ్బందిపడుతున్న స్టార్ క్రికెటర్ మిచెల్ మార్ష్ విశ్రాంతి తీసుకోనున్నాడని, అయితే అతడి స్థానంలో మరో ఆల్‌రౌండర్‌ను ఎంపిక చేసినట్లు తెలిపింది. బ్యూ వెబ్‌స్టర్ అనే యంగ్ ప్లేయర్ ఈ మ్యాచ్ ద్వారా టెస్టుల్లోకి అరంగేట్రం చేయనున్నట్లు ప్రకటించింది.

ఇదిలా ఉండగా, ఒకే సిరీస్‌లో ఆసీస్ తరఫున ముగ్గురు కొత్త ఆటగాళ్లు టెస్టుల్లో డెబ్యూ చేయడం గమనార్హం. ఇప్పటికే మెక్‌స్వీనీ, సామ్ కొన్‌స్టాస్ ఆడగా, ఇప్పుడు వారితో పాటు బ్యూ వెబ్‌స్టార్ అద్భుతాలు సృష్టించనున్నాడు. ఇప్పటికే 2-1 ఆధిక్యంతో కొనసాగుతున్న ఆసీస్ ఇక్కడా గెలిచి పదేళ్ల తర్వాత స్వదేశంలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీని దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే టీమిండియా మాత్రం ఈ సిరీస్‌ను సమం చేసి స్వదేశానికి వెళ్లాలని భావిస్తోంది.

***ఫస్ట్‌క్లాస్‌లో అదుర్స్!***

స్టార్ ఆల్‌రౌండర్, టీ20 జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్‌ను తప్పించడం వెనక గాయమని చెబుతున్నాప్పటికీ అతడి ఫామ్ ప్రధాన కారణమంటూ క్రికెట్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. నాలుగు టెస్టుల్లో అతడు కేవలం 73 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లోనూ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. దీంతో తనకు బదులు దేశవాళీలో అదరగొట్టిన 31 ఏళ్ల వెబ్‌స్టర్‌పై ఆసీస్ మేనేజ్‌మెంట్ మొగ్గు చూపింది. ఇక 1993 డిసెంబర్ 1న హెూబర్ట్‌లో జన్మించాడు. 2014లో దేశవాళీ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడీ యంగ్ ప్లేయర్. టాస్మానియా తరఫున కేవలం 93 ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లోనే 5,297 పరుగులు చేసి అబ్బురపరిచాడు. ఇందులో 12 సెంచరీలు ఉండటం గమనార్హం. ఇటు బౌలర్‌గానూ 148 వికెట్లు తీసి సత్తా చాటాడు.

***అందనంత 'ఎత్తు'***

ఇదిలా ఉండగా, నాలుగేళ్ల క్రితం వరకూ ఆఫ్‌స్పిన్నర్‌గా ఉన్న వెబ్‌స్టర్ ఆ తర్వాత సీమ్ బౌలింగ్ వైపుకు అడుగులేశాడు. అతడు దాదాపు 2 మీటర్ల ఎత్తు ఉంటాడు. అంటే ఆరున్నర అడుగులు. అయితే వెబ్‌స్టర్ మీడియం పేసర్‌గా మారేందుకు ఎంతో శ్రమించాడు. తన పెర్ఫామెన్స్‌తో టాస్మానియా జట్టులో స్టార్ ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. మరోవైపు గత మూడు సీజన్ల నుంచి మిడిలార్డర్‌లో ఎన్నో కీలక ఇన్నింగ్స్ చేయడంతో పాటు స్టార్ పేసర్‌గా వికెట్లూ అందించాడు. భారత్ ఎతో ఆస్ట్రేలియా ఎ సిరీస్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. టీమిండియాతో అడిలైడ్ వేదికగా జరిగిన టెస్టులోనే అరంగేట్రం చేస్తాడని అంతా ఊహించారు. అప్పటి నుంచే నేషనల్ టీమ్‌లోకి వచ్చేందుకు తీవ్రంగా శ్రమించాడు. ఇప్పుడీ సిడ్నీ టెస్టుకు ఎంపిక కావడంపై వెబ్‌స్టర్ సంతోషం వ్యక్తం చేశాడు. జట్టు కోసం ఏం చేయాలన్నా తాను సిద్ధమేనంటూ పేర్కొన్నాడు. గత పదేళ్లుగా చేసిన కష్టానికి ఇప్పుడు ప్రతిఫలం దక్కిందని వెబ్‌స్టర్ అన్నాడు.

***ఆస్ట్రేలియా తుది జట్టు ఇదే:***

ఉస్మాన్ ఖవాజా, సామ్ కొన్‌స్టాస్, మార్నస్ లబుషేన్, బ్యూ వెబ్‌స్టర్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, పాట్ కమిన్స్, అలెక్స్ కేరీ, మిచెల్ స్టార్క్, నాథన్ లైయన్, స్కాట్ బోలాండ్

# రోహిత్ యువకుడేమీ కాదు..!

### అతడి రిటైర్‌మెంట్‌పై ఎటువంటి ఆశ్చర్యం లేదు: మాజీ కోచ్ రవిశాస్త్రి

ఆస్ట్రేలియాతో ఐదో టెస్టు కోసం టీమ్ ఇండియా సన్నద్ధమవుతోంది. ఈ టెస్టులో గెలిస్తేనే భారత్ సిరీస్‌ను కోల్పోకుండా డ్రాతో గట్టెక్కే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోలుగుతుంది. మరోవైపు ఈ సిరీస్‌లో కెప్టెన్‌గానూ, బ్యాటర్‌గానూ ఇబ్బంది పడుతోన్న రోహిత్ సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేస్తాడంటూ కథనాలు వస్తున్నాయి. వీటిపై భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి స్పందించాడు. ఇదేమీ తనను షాక్‌కు గురిచేయదని.. అతను చివరి మ్యాచ్‌లోనైనా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాలని వ్యాఖ్యానించాడు.





"నేను రోహిత్‌కు దగ్గరగా ఉండుంటే.. అతడికి ఒకటే సూచిస్తా. మైదానంలోకి దిగినప్పటినుంచి వేగంగా ఆడమని చెబుతా. వెళ్లామా? ఎటాకింగ్ చేశామా? అన్నట్లుగా ఉండాలి. ఇప్పుడు అతడు ఆడుతున్న తీరు బాగోలేదు. ఫామ్ పరంగా గొప్పగా అనిపించడం లేదు. ప్రత్యర్థిపై రోహిత్ దూకుడుగా ఆడితేనే ఫలితం ఉంటుంది. కెరీర్ కొనసాగించడంపై నిర్ణయం తీసుకోవాల్సింది అతడే. ఒకవేళ రోహిత్ రిటైర్మెంట్ తీసుకుంటే నేనేమీ షాక్‌కు గురికాను. ఎందుకంటే అతడు కుర్రాడేమీ కాదు. చాలామంది యువ క్రికెటర్లు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. శుభమన్ గిల్ వంటి ప్లేయర్ ముందు వరుసలో ఉన్నాడు. 2024లో అతడు 40 సగటుతో పరుగులు రాబట్టాడు. ఆసీస్‌తో టెస్టు సిరీస్ అనంతరం రోహిత్ నిర్ణయం తీసుకోవచ్చు. ఒకవేళ భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే పరిస్థితి భిన్నం. అప్పుడు సరైన సమయం చూసి వీడ్కోలు పలికే అవకాశం రోహిత్‌కు ఉంది" అని రవిశాస్త్రి వెల్లడించాడు.

***ఐదో టెస్టుకు గిల్ సారథ్యమా?***

ఆసీస్ - భారత్ జట్ల మధ్య ఐదో టెస్టు శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. తుది జట్టులో రోహిత్ ఉంటాడా? లేదా? అనే దానిపై కోచ్ గంభీర్ నేరుగా సమాధానం ఇవ్వలేదు. దీంతో రోహిత్ ఆడకపోవచ్చని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరి అతడు లేకపోతే సీనియర్ విరాట్ కోహ్లికి సారథ్యం అప్పగిస్తారని అభిమానులు భావిస్తున్నారు. కానీ, మాజీ క్రికెటర్ శ్రీవాత్స్ గోస్వామి మాత్రం శుభమన్ గిల్‌ను కెప్టెన్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నాడు. అందుకుతగ్గట్టుగానే భారత శిబిరం ప్రాక్టీస్ చేస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025-27 సీజన్ కోసం టీమ్ ఇండియా సన్నాహాలను ప్రారంభించినట్లు వెల్లడించాడు. ఒకవేళ సిడ్నీ టెస్టులో రోహిత్ లేకపోతే.. ఓపెనర్లుగా యశస్వి, కేఎల్ రాహుల్ వస్తారు. వన్‌డౌన్‌లో గిల్ ఆడతాడు. బాక్సింగ్ డే టెస్టులో గిల్ ఆడని విషయం తెలిసిందే.

## రోహిత్‌కు ఆ హక్కు ఉంది: మైకేల్ క్లార్క్



భారత కెప్టెన్ రోహిత్ శర్మ తన ఇష్టమైన సమయంలో క్రికెట్ కు గుడ్ బై చెప్పే హక్కు ఉందని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైకేల్ క్లార్క్ అన్నాడు. 37ఏళ్ల రోహిత్ న్యూజిలాండ్ తో జరిగిన స్వదేశీ టెస్ట్ సిరీస్‌లో రోహిత్ పేలవమైన ఆట తీరును కనబర్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా శర్మ తడబడుతున్నాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటివరకు నాలుగు టెస్టులు ముగిశాయి. ఇందులో మూడు టెస్ట్‌ల్లో రోహిత్ శర్మ ఆడాడు.

మూడు టెస్టుల్లో రోహిత్ 6.20 సగటుతో 31 పరుగులు చేశాడు. ఈ సిరీస్ లో అతని అత్యధిక స్కోర్ 10గా ఉంది. ఈ నేపథ్యంలోనే రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకోవాలని డిమాండ్ వచ్చింది. దీనిపై క్లార్క్ మాట్లాడాడు. "అనేక మంది ఆటగాళ్లను చూస్తాం. కొందరికి కెప్టెన్సీ అచ్చి రాదు. రోహిత్ సిడ్నీలో ఆడతాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. అతనిని డ్రాప్ చేస్తారని నేను అనుకోను. కెప్టెన్‌గా ఉన్నప్పుడు మీకు ఇంకా కొంచెం వెసులుబాటు లభిస్తుంది" అని క్లార్క్ పేర్కొన్నాడు.

కానీ రోహిత తన ఇష్టప్రకారం వీడ్కోలు పలకడానికి అవకాశం ఉంది. సిడ్నీ అతని చివరి టెస్ట్ అవుతుందా అనే ఆలోచన లేదని క్లార్క్ చెప్పాడు. అతను ఏమి ఆలోచిస్తున్నాడో తనకు ఖచ్చితంగా తెలియదని" క్లార్క్ అన్నాడు. "రోహిత్‌కు కెప్టెన్సీ వైజ్‌గా ఎలా అనిపిస్తుందో నాకు ఖచ్చితంగా తెలియదు. అతనికి ఈ మధ్యే కొడుకు పుట్టాడు. అతను ఖచ్చితంగా సిడ్నీలో ఆడతాడని నేను ఊహించుకుంటాను" అని క్లార్క్ వివరించాడు.

## బ్లో అప్

సోనాల్ చౌహాన్




# సెన్సేషనల్ కలెక్షన్స్‌తో దూసుకుపోతున్న పుష్ప 2

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన లేటెస్ట్ సెన్సేషన్ 'పుష్ప-2' బాక్సాఫీస్ దగ్గర ఏమాత్రం తగ్గదే లే అంటూ దూసుకుపోతుంది. దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా పూర్తి యాక్షన్ డ్రామాగా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాను డిసెంబర్ 5న గ్రాండ్ రిలీజ్ చేయగా, ఈ మూవీ విడుదలైన అన్ని చోట్ల పాజిటివ్ టాక్ రావడంతో దూసుకెళ్తుంది.

ఇక బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తున్న 'పుష్ప 2' మూవీ సెన్సేషనల్ కలెక్షన్స్‌తో రన్ అవుతోంది. ఈ సినిమా రిలీజ్ అయ్యి నాలుగు వారాలు పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.1799 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లతో దుమ్ము లేపింది. ఈమేరకు చిత్ర యూనిట్ తాజాగా ఓ పోస్టర్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు.

'పుష్ప 2' సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ బాక్సాఫీస్ దగ్గర వండర్స్ క్రియేట్ చేయడం తో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాలో అందాల భామ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించగా ఫహాద్ ఫాజిల్, జగపతి బాబు, రావు రమేష్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేశారు.



# తెలుగు రాష్ట్రాల్లో 'మార్కో' విధ్వంసం

*టాలీవుడ్‌లో యాక్షన్ చిత్రాలకు ఎలాంటి ఆదరణ లభిస్తుందో అందరికీ తెలిసిందే. అయితే, డబ్బింగ్ సినిమాలకు కూడా యాక్షన్ మూవీ లవర్స్ అదిరిపోయే రెస్పాన్స్ అందిస్తుంటారు. తాజాగా మలయాళంలో తెరకెక్కిన 'మార్కో' మూవీ న్యూ ఇయర్ కానుకగా తెలుగులో రిలీజ్ అయ్యింది.*

*ఈ సినిమాలో ఉన్ని ముకుందన్ హీరోగా నటించడం.. టీజర్, ట్రైలర్లలో మాస్ కంటెంట్ ఆకట్టుకునేలా ఉండటంతో ఇక్కడి ప్రేక్షకుల్లో ఈ సినిమాపై అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక ఈ సినిమాను పూర్తి వైలెంట్ మూవీగా మేకర్స్ ప్రమోట్ చేయడంతో ఈ సినిమాను చూసేందుకు తెలుగు ప్రేక్షకులు ఆసక్తిని చూపారు. దీంతో ఈ సినిమాకు రిలీజ్ రోజున మంచి ఆదరణ దక్కిందని చెప్పాలి.*

*'మార్కో' చిత్రానికి తెలుగు రాష్ట్రాల్లో తొలి రోజు ఏకంగా రూ. 1. 75 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు మేకర్స్ వెల్లడించారు. ఓ మలయాళ డబ్బింగ్ సినిమాకు ఇదే అత్యధిక వసూళ్లు అని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాను హనీఫ్ డైరెక్ట్ చేయగా ఇందులో సిద్ధిఖీ, జగదీష్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు.*




# డాకు మహారాజ్ నుంచి 'దబిడి దిబిడి' సాంగ్ రిలీజ్



*గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'డాకు మహారాజ్' సంక్రాంతి కానుకగా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాను దర్శకుడు బాబీ డైరెక్ట్ చేస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు నెక్స్ట్ లెవెల్‌లో క్రియేట్ అయ్యాయి. ఇక ఈ సినిమా నుంచి ఇప్పటివరకు రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఈ మూవీని ఎప్పుడెప్పుడు చూద్దామా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.*

*అయితే, తాజాగా ఈ సినిమా నుంచి 'దబిడి దిబిడి' అనే సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. థమన్ అందించిన క్యాచీ ట్యూన్‌కి బాలయ్య మార్క్ స్టెప్పులతో ఇరగదీశాడు. ఇక ఆయన సరసన బాలీవుడ్ భామ ఊర్వశి రౌతేలా ఈ పాటలో చిందులు వేసింది. వీరిద్దరి కాంబినేషన్ రిఫ్రెషింగ్‌గా ఉండటంతో ఈ పాట అభిమానులను ఆకట్టుకుంటోంది.*

*ఈ సినిమాలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి, బాబీ డియోల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను నాగవంశీ, సాయి సౌజన్య ప్రొడ్యూస్ చేస్తున్నారు.*



# చిన్న చిత్రంగా వచ్చి పెద్ద విజయాన్ని అందుకుంటున్న "డ్రింకర్ సాయి"

*ఇయర్ ఎండ్‌లో చిన్న చిత్రంగా రిలీజై పెద్ద విజయాన్ని సాధించింది "డ్రింకర్ సాయి" మూవీ. ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మంచి వసూళ్లు దక్కుతున్నాయి. ప్రేక్షకుల ఆదరణ చూసి స్మాల్ ఫిల్మ్ బిగ్ హిట్ అంటూ ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. "డ్రింకర్ సాయి"లోని కథా కథనాలు మేకింగ్ అటు మాస్, ఇటు క్లాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి.*

*సినిమాలోని ఎమోషన్స్ ఫ్యామిలీ ఆడియెన్స్‌కు రీచ్ అయ్యింది. తెలంగాణతో చూస్తే ఏపీలో ఈ మూవీకి ఎక్కువగా కలెక్షన్స్ వస్తున్నాయి. రూరల్ ఏరియాల్లో సైతం ఇంప్రెసివ్ కలెక్షన్స్ అందుకుంటోంది "డ్రింకర్ సాయి" సినిమా. ఫన్ ఎలిమెంట్స్, లవ్ స్టోరీ, సూపర్ హిట్ మ్యూజిక్, ఫైట్స్..ఇవన్నీ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటున్నాయి.*

*"డ్రింకర్ సాయి" చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యునానమస్ గా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది.*

# ముహూర్త కార్యక్రమాలతో ప్రారంభమైన మహేష్, రాజమౌళి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్

ఇప్పుడు ఇండియన్ సినిమా అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ఏదన్నా ఉంది అంటే అది ఖచ్చితంగా సూపర్ స్టార్ మహేష్ బాబు అలాగే దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో చేస్తున్న సెన్సేషనల్ చిత్రం అనే చెప్పాలి. మహేష్ కెరీర్ లో 29వ సినిమాగా మహేష్, రాజమౌళి కాంబినేషన్ లో మొదటి సినిమాగా ఇది తెరకెక్కుతుంది.

అయితే ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న తరుణంలో మేకర్స్ నేడు సైలెంట్ గా ముహూర్త కార్యక్రమాలు చేసేసారు. హైదరాబాద్ లోనే అల్యూమియం ఫ్యాక్టరీలో చిత్రం ప్రధాన బృందం మాత్రమే ఈ ముహూర్త కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అయితే ఎలాంటి ఫోటో లేదా వీడియో ఫుటేజ్‌ని చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చెయ్యలేదు. కానీ సినిమా అయితే నేడే ఆరంభం అయ్యింది. మరి అధికారికంగా అనౌన్సమెంట్ కోసం



అభిమానులు ఇపుడు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే ఆల్రెడీ సోషల్ మీడియాలో కూడా ఫ్యాన్స్ ట్రెండింగ్ చేస్తూ అదరగొడుతున్నారు.